ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 15 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 336 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల







-రంగుల హరివిల్లు
-ఇంటింటా హోలీ సందడి
-ఆడిపాడిన యువతీ, యువకులు
-అంబరాన్నంటిన వేడుకలు
-హైదరాబాద్‌లో సంబురాలు
-రంగుల్లో మునిగి తేలిన యువత

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**
హోలీ సంబురాలు అంబరాన్నింటి తాకాయి. శుక్రవారం ఉదయం నుంచి దేశవిదేశాలతోపాటు తెలంగాణలో యువతి, యువకులు రంగుల్లో మునిగి తేలారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ.. దేశ వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. విదేశాల్లో ఉండే భారతీయులు కూడా హోలీ పండుగను జరుపుకున్నారు. హైదరాబాద్‌తోపాటు ముంబయి, కోల్‌కత్తా, చెన్నై, న్యూఢిల్లీ, లక్నో, వారణాసి తదితర ప్రాంతాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నగర వ్యాప్తంగా హోలీ వేడుకలను యువకులు ఉత్సహంగా నిర్వహించారు. సప్తవర్ణాల్లో కుర్రకారు హుషారుగా పాటలు పాడుతూ డ్యాన్స్ చేశారు. ఒకరికి ఒకరు ముఖానికి సహజ సిద్ధమైన



# చిరంజీవికి అరుదైన గౌరవం

యుకె ప్రభుత్వ జీవితకాల సాఫల్య పురస్కారం
మెగాస్టార్ కు అంతర్జాతీయ అవార్డు'జీవిత సాఫల్య పురస్కారం'
ప్రకటించిన బ్రిడ్జ్ ఇండియా
40 ఏళ్ల సినీరంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా..
లండన్ పార్లమెంట్ లో చిరంజీవికి సత్కారం
ఈ నెల 19వ తేదిన హౌస్ ఆఫ్ కామన్స్ లోఅవార్డు ప్రదానోత్సవం



**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**
ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం లభించింది. నాలుగు దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు నవేందు మిశ్రా మెగా స్టార్

# స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్.

## రేపట్నుంచే ఒంటిపూట బడులు!

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**
తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎండలు మాడు పగలగొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీక్షణంగా కాస్తుంది. ఈ క్రమంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ప్రకటన చేశాయి. స్కూల్ విద్యార్థులకు శనివారం (మార్చి 15) నుంచి ఒంటి పూట బడులు ఇస్తున్నట్లు ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటి పూట బడులు నిర్వహిస్తామని పాఠశాల విద్యాశాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఉదయం 8 గంటల నుంచే బడులు ప్రారంభం కానున్నాయి.

ఇక మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే పాఠశాలలు పని చేయనున్నాయి. ఆ తర్వాత విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించి పిల్లలను ఇంటికి పంపించేస్తారన్నమాట. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు మాత్రం సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని



## సికింద్రాబాద్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు

# ముందడుగు..

- ప్యారడైజ్ జంక్షన్ నుంచి మిలిటరీ డెయిరీ ఫాం వరకు..
- టెండర్లను ఆహ్వానించిన హెచ్ఎండీఏ

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**
సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవే-44లోని మిలిటరీ డెయిరీఫాం వరకు 5.32 కిలోమీటర్ల మేర డబుల్‌డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించేందుకు హెచ్ఎండీఏ సిద్ధమైంది. రూ. 652 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లను ఆహ్వానించింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు గతేడాది సీఎం రేవంత్ రెడ సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ జంక్షన్ వరకు 18.124 కిలోమీటర్ల మేర, ప్యారడైజ్ నుంచి నేషనల్ హైవే-44లోని



# మన అభివృద్ధిలో హిందీ కూడా భాగమే



**పిఠాపురం, మార్చి 14 (అక్షరం న్యూస్)**
హిందీ భాషను వద్దని కొందరు చెప్పడం కరెక్ట్ కాదన్నారుఅధినేత పవన్ కళ్యాణ్. ఎందుకంటే అఖండ భారత దేశంలో హిందీ మాట్లాడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని.. అది అవసరం అన్నారు. మన సినిమాలను ఉత్తర ప్రదేశ్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో విడుదల

# విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**



ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఈరోజు (శుక్రవారం) ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.కాగా..

## కన్నుల పండువగా నరసింహుని

# తెప్పోత్సవం

భక్త జనసంద్రంగా కోనేరు
మారు మ్రోగిన గోవిందా నామ స్మరణ
వేలాది గా తరలివచ్చిన భక్తులు



# హోలీ రంగుల కేళీ

రంగులు అద్దుకుని కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా అందరూ హోలీ వేడుకల్లో మునిగి తేలారు. గల్లీ గల్లీలో హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి. పలు చోట్ల హోలీ ఈవెంట్స్ సైతం ఏర్పాటు చేశారు. డీజే సాంగ్స్ , రెయిన్ డ్యాన్స్ తో కుర్రకారు ఉర్రూతలు ఊగారు.

హైదరాబాద్‌లో ఆంక్షల మధ్య హోలీ

ఒక వైపు రంజాన్ మాస శుక్రవారం.. మరో వైపు ఇదే రోజు హోలీ కావడంతో పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రధానంగా చార్మినర్, ఉత్తర భారతదేశం నివాసులు అధికంగా ఉన్న బేగం బజార్ తదితర ప్రాంతాల్లో ఆంక్షలు కఠినతరం చేశారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా ఆంక్షల నడుమ హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గల్లీలోనూ చిన్నారులు, యువత, పెద్దలు సైతం హోలీ సంబురాల్లో పాల్గొని రంగులు పూసుకున్నారు. చార్మినర్, కోఠి, బేగంబజార్ తదితర ప్రాంతాల్లో ఉదయం నుంచి చిన్నపిల్లలు, యువత రోడ్లపైకి ఉత్సహంగా రంగులు చల్లుకున్నారు. అలాగే అమీర్‌పేట, ఎర్రగడ్డ, బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, పటాన్‌చెరు, గచ్చిబౌళి, కొండాపూర్, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో హోలీ సంబురాలు అంబరాన్ని తాకాయి.

కేంద్ర మంత్రి సంజయ్ కేరింతలు

కరీంనగర్ బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట హోలీ సంబురాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ముఖ్య కార్యకర్తలు, కార్యకర్తలు అభిమానులతో కలిసి రంగుల్లో మునిగి తేలారు. యువత కేరింతలతో ఆయన గొంతు కలిపారు. ఆయనతోపాటు కార్యకర్తలు, నాయకులు ఫుల్ జోష్‌గా రంగుల్లో మునిగి తేలారు. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో దేశ వ్యాప్తంగా హోలీ పండుగను వైభవోపేతంగా జరుపుకుంటున్నారన్నారు. ఎల్లప్పుడు హిందూ సమాజం ఒకే తాటిపై ఉండాలని ఆకాంక్షించారు.

దప్పు కొట్టి డ్యాన్స్ చేసిన జగ్గారెడ్డి

హోలీ సందర్భంగా అందరి కళ్లు జగ్గారెడ్డిపై పడుతుంది. సంగారెడ్డిలో హోలీ సంబురాల్లో జగ్గారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా కనిపించారు. కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలో రామ్ నగర్ కాలనీలో తన చిన్న నాటి మిత్రులతో కలిసి కాముని దహన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన చిన్నప్పటి దోస్తులతో కాసేపు ముచ్చటించిన తర్వాత కాముని దహనం ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దప్పు కొడుతూ.. డ్యాన్స్ చేస్తూ అక్కడ ఉన్న వాళ్లందరిని ఉత్సాహపరిచాడు.

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ సంబరాలు

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా పోలీసు గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హోలీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పాల్గొని అధికారులకు సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభ్ఞాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని సూచించారు.
మల్లారెడ్డి మాస్ డ్యాన్స్
హోలీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బోయిన్‌పల్లిలోని వారి నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్స్, పిల్లలతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా తన సతీమణికి మల్లారెడ్డి రంగులు పూశారు. అలాగే, తన మనుమరాళ్లను ఎత్తుకుని మాస్ డ్యాన్స్ చేశారు. దప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక, తనదైన శైలిలో స్టేప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు.
హోలీ వేడుకలో న్యూజిలాండ్ ప్రధాని సందడి
హోలీ వేడుకల్లో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ పాలుపంచుకున్నారు. ఉత్సాహంగా 3, 2, 1 అంటూ ప్రజలపై రంగులు చల్లారు. న్యూజిలాండ్ ప్రధాని సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కన్నుల పండువగా నరసింహుని
# తెప్పోత్సవం

**ధర్మపురి, మార్చి 14 (అక్షరం న్యూస్)**

జగిత్యాల జిల్లాలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి (యోగ)డోలోత్సవం, తెప్పోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది.సాయంత్రం వేళలో గోధూళి సమయాన స్వామివారిని అందంగా అలంకరించిన సేవ లపై ఆసీను లు చేసి మేళతాళాలతో భక్తజనం తోడురాగా స్థానిక (కోనేరు )బ్రహ్మ పుష్కరిణి తీసుకువచ్చి కోనేరులో గల హంస వాహనంపై స్వామివారిని ఐదు ప్రదక్షిణలు చేసి తెప్పోత్సవం నిర్వహించగా భక్తజనం స్వామివారి ని అనుసరిస్తూ గోవింద నామ స్మరణలతో స్వామివారలకు బుక గులాలు చల్లి మొక్కలు చెల్లించారు.అనంతరం కోనేరు లో మధ్యగల భోగ మండపంలో స్వామివారిని అసిను లు చేసి డోల లూగించ డోలోత్సవం జరిపారు. స్వామి వారిని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తజనం తరలివచ్చి ఉత్సవం అనంతరం స్వామివారిని బారులు తీరి డోలోత్సవ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో సిఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 ల మంది పోలీసుల తోఎస్ఐ లు ఉదయ్ కుమార్,శ్రీధర్ రెడ్డి, సతీష్, ఉమా సాగర్ లు భద్రత ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వాహక అధికారి సంకటల శ్రీనివాస్ ఎప్పటికప్పుడు భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు.ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,స్వామివారి ని దర్శించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారుల ను సమన్వయం చేసి ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంఘనబట్ల దినేష్,వేముల రాజేశ్, బాధినేని రాజేందర్, చిపిరిశెట్టి రాజేశ్,బీఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సంగి సత్తెమ్మ,ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్, ఎదులపురం మహేందర్,రాపర్తి సాయి,స్తంభం కాడి గణేష్,గుడ్ల రవి,పవన్,గ్రామ పురప్రముఖులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురికి భక్తుల తాకిడి
ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి ఐదో రోజు స్వామివారిని దర్శించేందుకు సుదూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి పవిత్ర గోదావరి నదులు పుణ్యస్నాన ఆచరించి గోదావరి మాతను పూజించి అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధాలయాల్లో వారు తీరి స్వామివారిని దర్శించుకొని స్వామివారికి పట్టణామాలు కోరవీసాలు మొక్కులు చెల్లించుకొని తలనీలాలు సమర్పించారు

భక్తులకు అన్నదానం%ా.

%ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిరంతరం అన్నదాన ప్రక్రియ కొనసాగుతుంది భక్తులకు అనుగుణంగా భోజనం ఏర్పాటు చేసి భక్తులకు అన్నదానం చేస్తున్నారు అన్నదానం చేసిన వ్యక్తులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీవల్లి సేవా సంస్థ సభ్యులు అన్నదాన మరియు భక్తుల క్యూ లైన్ లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# మన అభివృద్ధిలో హిందీ కూడా భాగమే

చేస్తూ అక్కడి డబ్బులు తీసుకుంటున్నప్పుడు.. హిందీ వద్దంటే కుదరదు అంటూ తేల్చి చెప్పారు. మన అభివృద్ధిలో హిందీ కూడా భాగమే అంటూ తెలిపారు.

పిఠాపురం చిత్రాడలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, భారతదేశానికి బహుభాషే మంచిది హిందీలో మాట్లాడుతూ.. హోలీ శుభాకాంక్షలు తెలిపారు. తనను ఆదరించిన తమిళనాడు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశానికి బహుభాషే మంచిదని పవన్ అన్నారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. దేశ ఐక్యత కోసం బహుభాష అవసరమన్నారు

ఇక సనాతన ధర్మం, సెక్యులరిజం గురించి కూడా మాట్లాడారు. 'నేను ఇప్పుడేదో కొత్తగా సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నానని అనుకుంటున్నారు. కానీ నేను మొదటి నుంచి రామభక్తుడినే. గతంలో రాముడి తల నరికినప్పుడు కూడా నేను మాట్లాడాను. అమ్మవారిని అవమానించినప్పుడు కూడా బయటకు వచ్చి ప్రశ్నించాను. హిందూ దేవుళ్లను తిడుతుంటే కోపం రావొద్దంటే ఎలా. పాతబస్తీలో ఒక వ్యక్తి పోలీసులు 15 నిముషాలు టైమ్ ఇస్తే హిందువులను చంపేస్తాం అంటే కోపం రాదా' అంటూ ప్రశ్నించారు. తిట్టినా సరే కోపం రావొద్దంటే ఎలా.. ఇదే ఇతర మతాలను తిడితే ఊరుకుంటారా అంటూ అడిగారు. సనాతన ధర్మం జోలికి రావొద్దంటూ హెచ్చరించారు

ఇల్లు దూరమైనా.. చేతిలో దీపం లేకపోయినా.. అన్ని ఒక్కడ్నే అయి ముందుకు నడిచినట్లు తెలిపారు.2014లో జనసేన పార్టీని స్థాపించామన్నారు. బావ తీవ్రత ఉన్నందుకే పోరాట యాత్ర చేశామన్నారు. ఓటమి భయం లేదు గనుకే 2019లో పోటీ చేశామన్నారు. ఓడినా అడుగు ముందుకే వేశామన్నారు. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాలుగా ఉన్న టీడీపీ పార్టీని కూడా నిలబెట్టాం అని పవన్ కళ్యాణ్ అన్నారు.

2019లో మనం ఓడిపోయినప్పుడు వైసీపీ నేతలు సంబరపడి ఎన్నో అవమానాలకు గురిచేశారని పవన్ చెప్పారు.చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడిని జైల్లో పెట్టారని తెలిపారు. తనపై వైసీపీ ప్రభుత్వం చేయని కుట్రలేదని అన్నారు. మనల్ని అసెంబ్లీ గేటును కూడా తాకలేవు అని చరిచిన ఆ తొడల్ని బద్దలు కొట్టామని పవన్ వ్యాఖ్యానించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపిచి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏపీలో నిలబెట్టామన్నారు.

.నా తెలంగాణ కోటి రతనాల వీణ అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తాను.. కొండగట్టు అంజన్న దీవేలతో.. తెలంగాణ ప్రజల దీవెనలతో ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. గద్దర్ పాటను గుర్తు చేసుకున్నారు. నా అన్న గదరన్నకు వందనం అని తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చిన జనసైనికులకు అభినందనలు తెలిపారు. జనసేనకు తెలంగాణ జన్మభూమి.. ఆంధ్రప్రదేశ్ కర్మభూమి అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

గద్దరన్న ఖుషీ సినిమా చూసిన తర్వాత తన అన్నయ్యను కలిసి అనంతరం తనను కలిశారని పవన్ చెప్పారు. యే మేరా జహా పాటను ప్రశంసించారన్నారు. భారతమాతను సంకెళ్లను బంధించావు కాదా నీ భావం అర్థమైందినీవు ప్రజా సేవకు వెళ్లాలని గద్దర్ చెప్పారు అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

. త్రిభాష విధానంపై చర్చ జరుగుతున్నవేళ పవన్ కళ్యాన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రసంగిస్తున్న సమయంలో ఓజీ ఓజీ అని అరుస్తున్న కార్యకర్తలను వారించారు పవన్ కళ్యాణ్.

నా మాట వినడం వల్లే 151 సీట్లున్న పార్టీ పోయిందన్నారు. ఇప్పుడు కూడా తన మాట వినండి అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఐ లవ్యూ అంటూ కార్యకర్తలనుద్దేశించి అన్నారు పవన్.పోలీసు శాఖ అంటే తనకు ఎంతో గౌరవమని పవన్ కళ్యాణ్ చెప్పారు. సభకు సహకరించిన పోలీసులకు, డీజీపీ, కాకినాడ ఎస్పీకి, అధికారులకు పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తాను పోలీసు కానిస్టేబుల్ కొడుకుని ఉన్నతాధికారి కావాలనుకున్నారు కానీ.. తాను డిగ్రీ ఫెయిల్ అయ్యాయని చెప్పారు.

చంటి సినిమాలో హిరోయిన్‌లాచంటి సినిమాలో హీరోయిన్ మీనాను పెంచినట్లు తమ ఇంట్లో తనను చూసుకున్నారని పవన్ తెలిపారు. తనను బయటికి వెళ్లనిచ్చేవారు కాదన్నారు. ఒకసారి సాయంత్రం 6 గంటలకు వెళ్లాల్సిన తాను పదిన్నరకు ఇంటికి వెళ్లగా ఇంట్లోవారంతా ఎదురుచూశారన్నారు. చిరంజీవి సినిమా షూటింగ్ రద్దు చేసుకుని వచ్చారన్నారు. నాగబాబు ఇంటి బయట ఎదురుచూశారన్నారు.

తొలి ప్రేమ సినిమా సమయంలో తాను సంగీత్ థియేటర్‌లో ఓ ఇంగ్లీష్ సినిమా చూసేందుకు సెకండ్ షోకి వెళితే.. తన తండ్రి తిట్టాడని చెప్పారు. తాను హీరోను అని చెబితే ఇంకా తిట్టారన్నారు. తన తండ్రి తన అన్నయ్యను ఎక్కువ కొట్టేవారని చెప్పారు. దీంతో తాను ఏమి అనకుండా ఉండిపోయేవాడనని చెప్పారు.

అలాంటి తాను రాజకీయాల్లోకి రావడం దేవుడి రాతే అని అన్నారు. తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చానన్నారు.2007లో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినప్పుడు అన్ని సిద్ధాంతాల్లోని మంచిని తీసుకున్నట్లు తెలిపారు. కొందరు తన ఐడీయాలజీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. భిన్నత్వంలో ఉన్న వారిలో ఏకత్వం చూడగలిగాను కాబట్టే పవన్ కళ్యాణ్‌గా మీ ముందున్నానని చెప్పారు.

పార్టీ పెట్టాలంటే తండ్రి ముఖ్యమంత్రి కావాలా? మావయ్య కేంద్రమంత్రిగా ఉండాలా? బాబాయిని చంపించివుండాలా? అని పవన్ కళ్యాణ్ విమర్శలు చేశారు.దశాబ్దంపాటు పార్టీని మోయాలంటే ఎన్ని అవమానాలు భరించి ఎన్ని పోగొట్టుకోవాలి. వ్యక్తిగత జీవితాన్ని కోల్పోవాలి. ఆరోగ్యం కోల్పోవాలి. మార్షల్ ఆర్ట్స్ చేస్తున్నప్పుడు గ్రానైట్ రాళ్లను గుండెలపై పగులగొట్టిచ్చుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు తాను తన రెండోవ ఏడేళ్ల కొడుకును కూడా ఎత్తుకలోకేపోతున్నట్లు తెలిపారు.

మీ అండతో మళ్లీ ఆ బలాన్ని సాధిస్తున్నామన్నారు.రిజిస్టర్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా జనసేన మారిందని పవన్ కళ్యాణ్ అన్నారు. 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామన్నారు. గతంలో ఎంజే అక్బర్ అనే జర్నలిస్టు బీజేపీని విమర్శించారు.. ఆ తర్వాత 2014లో బీజేపీ నుంచే ఎంపీ అయ్యారు. తాను లెఫ్ట్ రైట్ మారితే తప్పా అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.అల్లరి చిల్లర వాళ్లు తనకు అవసరం లేదు.. మిలిటరీలా నిలబడేవారంటేనే ఇష్టమని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

ప్రధాని మోడీ బలమైన దేశం కావాలని, 5 ట్రిలియన్ ఎకనామీ కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. అందుకే దేశం కోసం నిలబడే యువత కావాలి. చంద్రబాబు వికసిత్ ఏపీ కోసం ఆలోచిస్తున్నారు. నేను భవిష్యత్ యువత కోసం ఆలోచిస్తున్నాను అని పవన్ కళ్యాణ్ చెప్పారు.

## విచారణకు హాజరైన
# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..

సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు.అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

## సికింద్రాబాద్‌లో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు
# ముందడుగు..

మిలిటరీ డెయిరీఫాం వరకు 5.32 కిలోమీటర్ల మేర మరో డబుల్‌డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు.
ఇటీవల రక్షణ శాఖ నుంచి భూములకు సంబంధించి క్లియరెన్స్ వచ్చింది. దాంతో పాటు డెయిరీఫాం వరకు డబుల్‌డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌లో బేగంపేట వద్ద విమానాశ్రయ ప్రాంగణంలో 0.6 కిలోమీటర్ల మేర అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మాణానికి ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్ నాగపూర్ మార్గంలోని ఎన్‌హెచ్–44లో సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి తాడ్‌బంద్– బోయిన్‌పల్లి జంక్షన్(%ఖుఎఎబఅఎ–దీశీఅఆజుఖుశ్రీశ్రీఎ జీబఅష్‌ఱశీఅ%)ల మీదుగా మిలటరీ డెయిరీ ఫామ్ రోడ్డు వరకు రూ.1,580 కోట్లతో ఎలివేటెట్ కారిడార్ నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది.

ఇందులో సగానికి పైగా నిధులను భూసేకరణకు వ్యయం చేయమన్నారు. రూ. 652 కోట్లను మాత్రమే సివిల్ పనులకు వినియోగించనున్నారు. ఎలివేటెడ్ కారిడార్‌లో భవిష్యత్తులో మెట్రో రైలు మార్గాన్ని డబుల్ డెక్కర్ కారిడార్‌గా నిర్మించనున్నారు. ఆరు లేన్ల కారిడార్‌లో 131 పిల్లర్లు ఉంటాయి. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు, బోయిన్‌పల్లి జంక్షన్‌కు సమీపంలో నిర్మాణానికి ఇరువైపులా 2 ర్యాంపులు కూడా నిర్మించనున్నారు.

## స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్.

విద్యాశాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఏపీలో ఒంటిపూట బడులు ఎప్పట్నుంచంటే..
మరోవైపు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కూడా ఒంటిపూట బడులపై తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో కూడా మార్చి 15 నుంచే ఒంటి పూట బడులు ప్రారంభంకానున్నట్లు ఉత్తర్వుల్లో విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు మార్చి 15 నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకు ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి. దీంతో బడుల పనివేళల్లో కూడా మార్పులు రానున్నాయి. ఉదయం 7.45 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న బడుల్లో మాత్రం మధ్నాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 25వ తేదీ నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయి. తిరిగి పాఠశాలలు జూన్ 12న పునఃప్రారంభం కానున్నాయి.

## తెలంగాణ గ్రూప్ -3
# ఫలితాలు విడుదల

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**

తెలంగాణ గ్రూప్–3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 1,365 గ్రూప్–3 సర్వీసుల పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షలు నిర్వహించగా.. ఈరోజు ఫలితాలను రిలీజ్ చేసింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్–3 రాత పరీక్షలు జరిగాయి. ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 50.24 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. గ్రూప్–3లో టాప్ ర్యాంకర్(పురుషులు) 339.24 మార్కులు, గ్రూప్–3లో మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in ద్వారా చెక్ చేసుకోవచ్చిన టీజీపీఎస్సీ అధికారులు పేర్కొన్నారు.కాగా.. ఈ నెలలోనే గ్రూప్ 1, గ్రూప్ –2 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈనెల 10, 11 తేదీల్లోనే గ్రూప్ 1 మెయిన్ ఫలితాలు, గ్రూప్–2 రాత పరీక్షల మార్కులను టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్–1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ – 1 ఫలితాలను మార్చి 10న టీజీపీఎస్సీ విడుదల చేసింది.
గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలు విడుదలైన తర్వాతి రోజే గ్రూప్ –2 ఫలితాలను కూడా విడుదల చేసింది టీజీపీఎస్సీ. ఈనెల 11న గ్రూప్–2 ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్–2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ 2 టాపర్‌కు అత్యధికంగా 447 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకులతో పాటు ఫైనల్ కీ కూడా విడుదలైంది.

## చిరంజీవికి
# అరుదైన గౌరవం

చిరంజీవి ని ఈ నెల 19న సన్మానించనున్నారు. లండన్ లోని హౌస్ ఆఫ్ కామన్స్ లో జరిగే ఈ కార్యక్రమానికి సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇక సినిమా, ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనుంది బ్రిడ్జ్ ఇండియా సంస్థ. ఈ అవార్డును అందుకునేందుకు చిరంజీవి ఈ నెల 18న లండన్ కు బయలుదేరి వెళ్లనున్నారు..

## వచ్చే నెల ఉద్యోగ విరమణ చేయనున్న సీఎస్ శాంతికుమారి !

**హైదరాబాద్ , మార్చి 14 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శిగా ఉన్న శాంతికుమారి వచ్చే నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంపికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే తన కసరత్తు ప్రారంభించినట్టు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.తనకు సన్నిహితంగా ఉండే మంత్రులతో పలు దఫాలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎంపికపై సీఎం రేవంత్ సమాలోచనలు జరిపినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సీనియర్ ఐఏఎస్‌లు అరవింద్ కుమార్, శశాంక్ గోయల్, రామకృష్ణారావు, జయేష్ రంజన్, వికాస్‌రాజ్ తదితరులకు అవకాశం ఉన్నా సీఎం రేవంత్ ఎవరి వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తిని రేపుతోంది.వచ్చే మూడున్నరేళ్లు కీలకంగా భావిస్తున్న సీఎం రేవంత్ తనతో పోటీ పడి పనిచేసేవారినే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు.



# అడ్వకేట్ ప్రొఫెషన్ అంత తేలిక ఏమీ కాదు.

## హైకోర్టు సీనియర్ న్యాయవాది

## జి .కరుణాకర్ రెడ్డి.

**హైదరాబాద్ / మార్చ్ 14/ అక్షరం న్యూస్ -:**

అడ్వకేట్ ప్రొఫెషన్ విచిత్రమైనది.
మిగతా ప్రొఫిషన్ల కన్నా విభిన్నమైనది.
అడ్వకేట్, డాక్టర్, ఆడిటర్, ఇంజనీర్, జర్నలిస్ట్, ఫార్మసిస్ట్ మొదలైన వృత్తులకు సంబంధించిన చదువులను వృత్తి విద్యా కోర్సులుగా పిలుస్తారు.
ఈ కోర్సులు ముఖ్యంగా స్వతంత్ర వృత్తులు చేసుకుంటూ జీవనం సాగించడానికి ఉద్దేశ్యం ఉన్న వారు చదువు కోవాలి.
ఈ వృత్తులలో కొనసాగడానికి అన్నింటికీ రకరకాల ఇబ్బందులు ఉన్నాయి.
వీటిలో అడ్వకేట్ వృత్తి అన్నింటిలోకి ఎక్కువ ఇబ్బందికరమైనది.

వాజ్యంలో ఇరువైపుల ఉండే కక్షిదారులలో ఎవరి తరుపున అయినా అడ్వకేట్ వాదించాల్సి ఉంటుంది.
అలా కాకుండా న్యాయం ఎటువైపు ఉంటే అటు వైపు తరుపునే వాదిస్తానని సినిమా ఫక్కీ నిజాయితీ అడ్వకేట్ ప్రొఫెషనుకు పనికిరాదు.
కేసుల విచారణలో నిజాయితీ, న్యాయం, చట్టబద్ధత, చూడాలి గానీ, కక్షిదారుడి వైపు న్యాయం ఉందో లేదో చూడకూడదు.
ప్రతి కక్షిదారుడికి తన తరుపున వాదించడానికి అడ్వకేటును నియమించుకునే హక్కు ఉంటుంది.
అందుకని అడ్వకేట్ కు తన దగ్గరకు వచ్చిన కక్షిదారుడి తరుపున వాదించవలసిన బాధ్యత ఉంటుంది.

ఈ బాధ్యతను అర్థం చేసుకోలేక ప్రజలు అడ్వకేట్ల గురించి తప్పుగా మాట్లాడుతూ ఉంటారు.
అడ్వకేట్ న్యాయ చట్టాల పరిధిలో తన క్లయింట్ కు ఎలాంటి న్యాయం అందించాలో దాని కోసం తన క్లయింట్ తరుపున వాదన చేయాలి.
క్లయింట్ కేసులో న్యాయం ఉందో లేదో నిర్ణయించడం న్యాయవాది పనికాదు, అది న్యాయస్థానం పని మాత్రమే.
ఈ విషయం ప్రజలకు అర్థం చేయడం కష్టం.
ప్రజలు అడ్వకేట్లు మోసం చేస్తారు, అబద్ధాలు చెబుతారు, అని అనుకుంటారు తప్ప అది వారి క్లయింట్ల కేసు అని అనుకోరు.
అందుకని ప్రజల దృష్టిలో అడ్వకేట్ల మీద ఉన్న చెడు అభిప్రాయాన్ని అడ్వకేట్లు భరించడం లిమొదటి కష్టం.లి

అడ్వకేట్ ప్రాక్టీసు తెచ్చుకోవడం అంత సులభం కాదు.
మొదటి నాలుగైదు సంవత్సరాలు కోర్టు అబ్జర్వేషన్, కోర్టు ప్రొసీజర్ తెలుసుకోవడానికి సమయం పడుతుంది.
తరువాత మాత్రమే స్వంతంగా ప్రాక్టీస్ చేయడానికి అవకాశం ఉంటుంది.
కనుక నాలుగైదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి రావచ్చు.
కనుక నాలుగైదు సంవత్సరాలు పేరెంట్స్ నుండి గానీ, జీవిత భాగస్వామి నుండి గానీ సహకారం తప్పనిసరి అవుతుంది.
ఇది లిరెండవ కష్టం.లి

ఇక స్వంత ప్రాక్టీసు మొదలుపెట్టిన తరువాత కేసులు తెచ్చుకోవడం పెద్ద సమస్య.
అడ్వకేట్లు ఎక్కువ అవడం వలన కాంపిటేషన్ ఎక్కువ.
కొందరు అడ్వకేట్లు రోజుకు లక్షల్లో సంపాదిస్తుంటే మరికొందరు అడ్వకేట్లు రోజుకు వంద సంపాదించడానికి కష్టపడుతున్నారు.
కొంతమంది అడ్వకేట్లు స్వంత ప్రాక్టీసు చేయలేక సీనియర్ల దగ్గర జూనియర్లుగా చేరిపోయి ఎదుగుబొదుగు లేకుండా జీవితం గడుపుతున్నారు.
కొంతమంది అడ్వకేట్లు సీనియర్ ఆఫీసుల్లో పనిచేస్తూ కనీసం కోర్టులకు కూడా వెళ్ళకుండా పని చేస్తున్నారు.
కనుక స్వంత ప్రాక్టీసు చేస్తూ నిలదొక్కుకోవడం లిమూడవ కష్టం.లి

ఇక పార్టీల నుండి అడ్వకేట్ ఫీజు వసూలు చేయడం తేలికైన విషయం కాదు.
ఒక సామెత ఉంది.
డాక్టర్ ముందు ఫీజు తరువాతే వైద్యం అంటాడు. (జబ్బు తగ్గిన తరువాత పేషెంట్ ఫీజు ఇవ్వడు అని)
లాయర్ ముందు కేసు తరువాత ఫీజు అంటాడు. (కేసు తరువాత ఎలాగైనా ఫీజు వసూలు చేయచ్చు అని)
కానీ ఇప్పుడు క్లయింట్లు తెలివి తేటలతో ఉంటున్నారు.
కేసు తీర్పు పరిణామం బట్టి ఫీజు ఇస్తున్నారు.
క్రిమినల్ కేసుల్లో ముద్దాయి మీద కేసు కొట్టేసినప్పుడు ఎక్కువగా ముద్దాయి ఫీజు ఎగ్గొట్టడం, తక్కువ ఫీజు ఇచ్చి వెళ్లి పోవడం చేస్తాడు.
ఇక సివిల్ కేసులలో ఫీజులు వసూలు చేయడం తలకుమించిన భారం.



చాలా బేరాలు ఉంటాయి.
కేసు తీర్పు తరువాత క్లయింటుకు ఫీజు ఇవ్వ బుద్ధి కాదు.
ఫీజు గురించి ఎక్కువ పట్టుబడితే క్లయింట్ కేసు పట్టుకుని ఇంకో అడ్వకేట్ దగ్గరకు పోతాడు.
అలాగని ఫీజు విషయంలో ఉదారంగా ఉంటే క్లయింట్ ఫీజు ఇవ్వకుండా ఎగ్గొట్టి పోతాడు.
దీని వలన ఫీజు వసూలు కోసం అడ్వకేట్ కొంచెం దుర్మార్గుడు కావలసి వస్తుంది.
కొంతమంది అడ్వకేట్లు తప్పుడు మార్గంలో వెళ్ళడం జరుగుతోంది.
ఇది అడ్వకేట్ ప్రొఫెషన్ మీదే తక్కువ చేసి మాట్లాడటానికి అవకాశం కల్పిస్తోంది.
ఇది అంతా లినాలుగవ కష్టం.లి

అడ్వకేట్ ప్రాక్టీసు స్వతంత్రమైనది అంటారు.
కానీ అది కేవలం ఆర్థికంగా బలంగా ఉన్న వారికి మాత్రమే.
ప్రాక్టీస్ సంపాదన మీద మాత్రమే ఆధారపడిన వారికి స్వేచ్ఛ స్వతంత్రం ఉండదు.
ఆరోగ్యం బాగా లేక కోర్టుకు వెళ్ళక పోయినా ఇబ్బందే.
వ్యక్తిగత అవసరాల కోసం కూడా సమయం దొరకదు.
ఇక క్లయింట్లను, జడ్జీలను, కోర్టు ఉద్యోగులను ప్రసన్నం చేసుకోవడం అవసరం.
ఇక సమాజంలో అడ్వకేట్ల పైన ఉన్న అనుమానాల వలన ఇబ్బందులు తలెత్తుతాయి.
అద్దెకు ఇల్లు దొరకడం కష్టమే. బ్యాంక్ లోన్లు, బయట అప్పులు దొరకడం కష్టం అవుతుంది.
అడ్వకేట్లకు పెళ్ళి సంబంధాలు కూడా రావు.
ఈ ప్రాక్టీసు కష్టాలు పడలేక కంపెనీలలో ఉద్యోగాలకు వెళ్తే చాలా ఇబ్బందులు తప్పవు.
కొంతమంది జ్యూడీషయల్ ఆఫీసర్స్ గా ఉద్యోగం సంపాదిస్తారు.
వారికి మంచి సంపాదన, సౌకర్యాలు, గుర్తింపు, గౌరవం లభిస్తాయి కానీ సమాజంతో సంబంధాలు కోల్పోతారు.
ఇవన్నీ లిఐదవ కష్టం.లి

అడ్వకేట్ నీతి, నిజాయితీ, చట్టం, న్యాయం, ధర్మం అంటే చాలా మందికి నచ్చదు.
అంటే అడ్వకేట్ నీతిగా నిజాయితీగా తమ వరకే ఉండాలి.
అవతలి పక్షం వారిని ఏలాగైనా ఓడించాలి.
అవతలి పక్షాన్ని ఓడించడానికి మాత్రమే చట్టం, న్యాయం ఉపయోగించాలి.
తమ వరకూ తిమ్మిని బమ్మి చేసైనా, అన్యాయం అక్రమాలు చేసైనా గెలిపించాలి.
అదే చాలా మంది క్లయింట్లు తమ అడ్వకేట్ నుండి కోరుకునేది.
ఎవరైనా సిన్సియర్ అడ్వకేట్ మీకు హక్కులు లేవు, మీ కేసు నిలబడదు, అనవసరంగా టైము, డబ్బు, వృధా చేసుకోకండి అంటే ఎవరూ వినరు.
ఆ అడ్వకేట్ కు ఏమీ రాదని నిర్ణయించేసి ప్రచారం చేస్తారు.
ప్రజలు అడ్వకేట్లని తప్పు పడతారు కానీ చాలా మంది అడ్వకేట్ దగ్గరకు వచ్చేదే దురుద్దేశాలతో, తప్పుడు ఆలోచనలతో, తమకు అక్రమ లాభం కలగాలని కోరుకుంటూ వస్తారు.
అందుకని అడ్వకేట్ ప్రాక్టీసు చేయాలంటే నీతి, నిజాయితీ అని కాకుండా, క్లయింట్ కోరుకున్నట్టుగా చేయాల్సి ఉంటుంది.
గవర్నమెంట్ ఉద్యోగికి లంచం ఇచ్చి పని చేయించుకోవాలని ఎలా అనుకుంటారో అలాగే అడ్వకేటు చేత తమకు అనుకూలంగా అన్ని రకాల పనులు చేయించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.
కనుక అడ్వకేట్ ప్రొఫెషన్ గౌరవం కోల్పోయింది.
ఇది లిఆరవ కష్టం.లి

ఇన్ని కష్టాలు పడ్డాక కొన్నేళ్ళకి సుమారు పదిహేను ఇరవై ఏళ్ళకి ఒక సేట్యురేషన్ (సంతృప్తత) పాయింట్ వస్తుంది.
అంటే బండబారి పోవడమన్నమాట.
అప్పుడు అడ్వకేట్ లో ఒక నిర్లిప్తత వస్తుంది.
అతను తన ఒరిజినల్ మనస్తత్వాన్ని, ఆలోచనను, ఆశయాలను మర్చిపోయి సాధారణ జీవితానికి అలవాటు పడతాడు.

అందుకే అడ్వకేట్ల నుండి మానవత్వవాదులు, ఆదర్శవాదులు, గొప్ప మేధావులు, మంచి నాయకులు తయారు కాలేకపోతున్నారు.
అడ్వకేట్ల తెలివితేటలు, నైపుణ్యం, వాదన పటిమ, విజ్ఞానం ఇవన్నీ దేశానికి ఉపయోగపడకుండా పోతున్నాయి.

# వ్యవసాయ మోటర్ ను ఎత్తుకెళ్లిన దొంగలు...

## -మండలంలో రెచ్చిపోతున్న దొంగలు ..




**శంకరపట్నం/కరీంనగర్ /మార్చి 14/అక్షరం న్యూస్..**
శంకరపట్నం మండలం ఇప్పలపల్లి రైతు ఓదెల దేవరాజు ఎస్సారెస్పీ కాల్వకు సిఆర్ఐ ఫైవ్ హెచ్పి మోటర్ తో వ్యవసాయం సాగు చేస్తున్నాడు.గురువారం సాయంత్రం వ్యవసాయ క్షేత్రానికి నీరు అందించి మోటర్ ఆఫ్ చేసి రాత్రికి ఇంటికి వెళ్ళాడు.యధావిధిగా శుక్రవారం ఉదయం వ్యవసాయ క్షేత్రానికి నీరు పెడదామని వెళ్ళగా మోటర్ కనిపించకపోవడంతో దేవరాజు కంగుతిన్నాడు.బాధితుడు మాట్లాడుతూ ఇప్పటివరకు పలుమార్లు ఈ గ్రామంలో దాదాపు పది మోటర్లు దొంగిలించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశాడు.మోటార్ విలువ రూ. 39వేలు ఉంటుందన్నాడు.బాధితుడు కేశవపట్నం పిఎస్ లో మోటర్ దొంగలించబడిందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు.

## తేనెటీగల దాడిలో నలుగురికి గాయాలు...



**శంకరపట్నం/కరీంనగర్ /మార్చి 14/అక్షరం న్యూస్..**
స్వగృహం నుండి దైవ దర్శనానికి వెళ్తున్న ఓ కుటుంబానికి తేనెటీగలు దాడి చేశాయి.శంకరపట్నం మండలం తాడికల్ దంపతులు దుబ్బాక నరసయ్య, దుబ్బాక రజిత, కూతురు అల్లుడు సమ్మెట శ్రీజ,సమ్మెట మహేందర్ దైవదర్శనానికి తాడికల్ నుండి నల్గొండ జాతరకు బయలుదేరారు.మానకొండూరు మండలం గట్టుదుద్దెనపల్లి కెనాల్ నుండి ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా తేనెటీగల గుంపు దాడి చేశాయి.ఈ ఘటనలో దుబ్బాక నరసయ్య,సమ్మెట మహేందర్ కు తీవ్ర గాయాలు అవ్వగా,దుబ్బాక రజిత సమ్మెట శ్రీజకు గాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఈఎంటి సతీష్ రెడ్డి,పైలెట్ సదన్ రెడ్డిలు ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కస్టాలు ..



**నియోజకవర్గంలో మరో 10 డయాలసిస్ బెడ్లు...**
**200 మంది రోగులకు డయాలసిస్ సేవలు..**
**16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్స్ ప్రారంభించనున్న కూనంనేని..**
**ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కూనంనేని కృషి.**

**భద్రాద్రి కొత్తగూడెం/పాల్వంచ / మార్చ్ 14/అక్షరం న్యూస్ - :**
పేదవర్గాల ప్రభుత్వ వైద్య శాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడంతో అదేవిహంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికలవరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిసిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాదాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరుచేయించగలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. మార్చి 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషిన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది, సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరొ ఐదు మిషిన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండాగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్య శాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పెదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం కూనంనేని చేస్తున్న కృషిని పేదవర్గాల హర్షిస్తున్నాయి.



# ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు



**భద్రాద్రి కొత్తగూడెం,మార్చ్ 14/అక్షరం న్యూస్ - :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ గ్రామానికి చెందిన యువకుడు ఏకంగా ఏడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. రుద్రంపూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన యువకుడు మొహమ్మద్ అఫ్రిద్ ఒకే సంవత్సరంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాల్లో సెలెక్ట్ అదరి దృష్టిని ఆకర్షించాడు
అతను టిఎస్ పి ఎస్సీ, ఆర్ఆర్బి ఎన్టీపిసి, ఎస్ఎస్ సి సిజిఎల్, జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఏకకాలంలో ఏడు ఉద్యోగాలు సాధించాడు.

కుటుంబ నేపథ్యం
మొహమ్మద్ రజాక్, ఫాతిమా దంపతులకు ఇద్దరు కుమారులు , మొదటి కుమారుడు మొహమ్మద్ పాషా జూనేద్ ఎంటెక్, ఎల్ఎల్ బి పూర్తి చేసి వ్యాపారం చేస్తున్నాడు, రెండో కుమారుడు అయిన మొహమ్మద్ హఫ్రీద్ బిఈ మెకానికల్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడై, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేశాడు. చదువుపై ఎనలేని ఆసక్తి ఉన్న అతను బీటెక్ పూర్తయ్యేలోపే పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు. ఆర్ఆర్బి ఎన్టీపిసి 2020 నోటిఫికేషన్ లో సెంట్రల్ గవర్నమెంట్ ట్రెయిన్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి, తన ప్రిపరేషన్ కి అడ్డంకి అవుతుందని రిజైన్ చేసి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాడు. ఆ క్రమం లో ఎస్ఎస్ సి సిజిఎల్ నోటిఫికేషన్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. ఆ తరువాత ఎస్ సిసిఎల్ జూనియర్ అసిస్టెంట్ పరీక్షలో 171వ ర్యాంక్ సాధించాడు. టిఎస్ పిఎస్సీ, గ్రూప్ 4 లో జిల్లా ఫస్ట్ వచ్చిన అతను ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. తాజా గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన
గ్రూప్ -1 లో 448 మార్క్లు సాధించాడు, గ్రూప్ -2 లో 377 మార్క్లు తో స్టేట్ 313 ర్యాంక్ సాధించాడు, %+=ాఖూ% -3 లో స్టేట్ 22వ ర్యాంక్ సాధించాడు. జూనియర్ లెక్చరర్ లో స్టేట్ 21వ ర్యాంక్ సాధించాడు. “ఈరోజు నా కృషికి ఫలితం దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక కావడం నాకు గర్వకారణం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని, నా విజయానికి నా తల్లిదండ్రుల సహాయం అమూల్యమైనదని, వాళ్లు నాకు పూర్తిగా మద్దతు అందించారని, ఎప్పుడూ నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవారని, ముఖ్యంగా కఠిన సమయాల్లో వాళ్ల మద్దతు నాకు బలాన్నిచ్చిందని మొహమ్మద్ హఫ్రీద్ తెలిపాడు. నా విజయానికి తోడ్పడిన నా కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులు, మరియు మెంటార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు.. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తూ, న్యాయసూత్రాలను అనుసరిస్తూ, నా బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని
అని మొహమ్మద్ హఫ్రీద్ తెలియజేశారు.
ఆరంభంలో కొన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ, తన నిరంతర కృషి, క్రమశిక్షణ, మరియు సమయపాలన వల్ల విజయాన్ని సాధించగలిగానని అంటున్నాడు. సరైన ప్రణాళిక వేసుకొని చదివితే, నిరంతరం ప్రయత్నిస్తే ప్రభుత్వ ఉద్యోగం సాధించటం సాధ్యమే” అని మొహమ్మద్ హఫ్రీద్ అభ్యర్థులకు సలహా ఇచ్చాడు.

కుటుంబ సభ్యుల ఆనందం
వారి కుమారుడు ఘన విజయాన్ని సాధించడంతో తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. “మా కుమారుడు చిన్నప్పటినుంచి కష్టపడే పిల్లాడు. చదువుపై ఆసక్తి ఎక్కువ. అతని కృషికి ఇవాళ ఫలితం వచ్చింది” అని తండ్రి మొహమ్మద్ రజాక్ ఆనందం వ్యక్తం చేశారు. తల్లి భావోద్వేగంతో మాట్లాడుతూ, “తన ప్రతి ప్రయత్నంలో మేము వెన్నుదన్నుగా నిలిచాం. ఇప్పుడు అతని కల నెరవేరింది. మాకు గర్వకారణంగా మారాడు” అని అన్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నాం.

# ఐటిడిపిఎ ఆవరణలో ఘనంగా హెూలీ వేడుకలు





**భద్రాచలం, మార్చి 14(అక్షరం న్యూస్):**

హెూలీ పండుగ అనేది గిరిజనులు, మార్వాడీలు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ హెూలీ అని, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి మనీషా అన్నారు. శుక్రవారం హెూలీ పండుగ సందర్భంగా ఐటీడీఏ ఆవరణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు ఆమె తన కుటుంబ సభ్యులతో ఐటిడిఏ మహిళ సిబ్బందితో ఆనందంగా కేరింతలు కొడుతూ హెూలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిన్న పిల్లలు అందరూ కూడా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ అనేది సంతోషంగా జరుపుకోవాలని, వాగులు, వంకలు, గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మనలో ఉన్న చెడుని తొలగించుకోవాలని, ఈ సంవత్సరం పాటుగా మనం చేసినటువంటి కార్యక్రమాలు అన్నీ కూడా మర్చిపోయి ఇకనుంచి మనకు మంచి జరగాలి అని కోరుకుంటూ అలాగే సమాజానికి కూడా మంచి జరగాలని ఉద్దేశంతో హెూలీ పండుగను ప్రతి సంవత్సరం జరుపుకుంటామని, ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి బంజారా, కోయ, ఆదివాసి గిరిజన తెగలు ఎక్కువగా చేసుకునే పండుగలలో హెూలీ పండుగ ఎంతో ముఖ్యమైనదని, మనతో పాటుగా మార్వాడి సోదరులు కూడా ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని, భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో హెూలీ పండుగను దిగ్విజయంగా చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అధికారులు, ఆదివాసి గిరిజనుల కుటుంబాలు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరొకసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఐటీడీఏ మహిళ సిబ్బంది మరియు ఐటీడీఏ నివాస గృహాలలోని మహిళలు చిన్నపిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏసీఎంఓ రమణయ్య, డిఈ డి కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఐటీడీఏ లోని వివిధ విభాగాల సిబ్బంది రామకృష్ణారెడ్డి, రాందాస్, సమ్మయ్య, రమణమూర్తి, మీసాల కృష్ణయ్య, వీరాస్వామి, ప్రసాద్,మహిళా

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహెూమం"







**పాల్వంచ మార్చి 14(అక్షరం న్యూస్):**

పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం 'గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో "చండీహెూమం" శుక్రవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. హెూమంలో 25 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/- రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చండీహెూమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు.

పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి తెలియజేశారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు షురూ





**భద్రాచలం, మార్చి 14(అక్షరం న్యూస్):**

దక్షిణయోధ్యగా పేరుందిన సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 12 వరకు జరగనున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ 6న శ్రీరామ నవమి పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణం, 7న పట్టాభిషేకం మిథలా స్టేడియంలో అంగరంగ వైభవంగా జరపనున్నారు.శుక్రవారం పాల్గుణ పూర్ణిమ నాడు సీతారాముల కళ్యాణ ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. పసుపు దంచి తలంబ్రాలు కలిపే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుండి 4 వేల మంది భక్తులు, గోటితో వలిచిన తలంబ్రాలను శిరస్సు పై ఉంచి, భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షణ గావించి తలంబ్రాలలో కలిపారు.

ఘనంగా వసంతోత్సవం, డోలోత్సవం.../// హెూలీ పూర్ణిమ సందర్భంగా భద్రాచలం రామాలయంలో వసంతోత్సవం, డోలోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి సహస్ర దారతో ప్రత్యేక స్నపనం నిర్వహించారు. అనంతరం స్వామివారిని అలంకరించి ఉయ్యాలలో ఉంచి డోలోత్సవం కన్నుల పండువగా జరిపారు. స్వామి వారికి నక్షత్ర, కుంభ హారతులను సమర్పించారు.వసంతోత్సవంలో భాగంగా ప్రధాన ఆలయంలోని ధ్రువమూర్తులకు, ఆంజనేయ స్వామి వారికి, లక్ష్మి తాయారు అమ్మవారికి వసంతాన్ని శాస్త్రోక్తంగా చల్లి, అనంతరం భక్తులపై వసంతోత్సవం చిహ్నంగా పసుపు నీళ్లు చిలకరించారు. సాయంత్రం స్వామి వారికి మేళతాళాలు, మంగళ వాయుధ్యాలు, వేదమంత్రాలు, భక్తుల జయ జయ ద్వానాల నడుమ తిరువీధి సేవ నిర్వహిండం జరిగింది.



# 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వ అప్పు లక్షా 50వేల కోట్ల అప్పు

**తొలి ఏడాది పాలనలో తీసుకున్నది లక్షా 24 వేల కోట్లు**
**స్వయంగా శాసనమండలికి వెల్లడించిన ప్రభుత్వం**
**గత డిసెంబరులో తీసుకున్నది రూ.13,909 కోట్లు**
**ఈ ఏడాది 70 రోజుల్లో 14,800 కోట్ల రుణాలు**
**ఇవన్నీ కలిపితే లక్షన్నర కోట్లు దాటే అవకాశం**
**బీఆర్ఎస్ హయాంలో అప్పు రూ.6,71,757 కోట్లు**
**రెండూ కలిస్తే రుణభారం రూ.8.24 లక్షల కోట్లు**



హైదరాబాద్, మార్చి 14 : ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. గత సమావేశాల్లో ఇదే అంశంపై ప్రభుత్వం మీద బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విరుచుకుపడగా, డిప్యూటీ సీఎం భట్టి అంతే ధాటిగా ఎదురుదాడి చేసి, ప్రభుత్వ వాదన వినిపించారు. ఈసారి కూడా అప్పులపైనే విపక్షాలు ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గత బుధవారం సీఎస్పీ సమావేశంలో కూడా అప్పులపై శ్వేతపత్రం ఇద్దామా? అని అధికార పార్టీ నేతలు చర్చించారు. ఇలాంటి తరుణంలో తమ ఏడాది పాలనలో ఏకంగా లక్షా 24 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని ప్రభుత్వం స్వయంగా అంగీకరించింది. ఈ మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. 1.24 లక్షల కోట్లు 2024 నవంబరు 30 వరకు చేసిన అప్పు. ఆ తర్వాత డిసెంబరులో 13,909 కోట్లు, 2025 సంవత్సరంలో జనవరి 1 నుంచి మార్చి 11 వరకు చేసిన మరో 14,800 కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. అంటే, రాష్ట్ర ప్రభుత్వ మార్చి వరకు గత 15 నెలల్లో తీసుకున్న అప్పు లక్షా 52 వేల కోట్లు దాటినట్లే భావించాల్సి వస్తోంది.

ఇందులో ఎఫ్ఆర్‌బీఎం పరిమితులకు లోబడి తెచ్చిన బడ్జెట్ అప్పులతో పాటు కార్పొరేషన్ల పేర గ్యారెంటీ అప్పులు, గ్యారెంటీలు లేకుండా తెచ్చిన అప్పులు ఉన్నాయి. గత శాసనసభ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వచ్చినపుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెచ్చిన అప్పులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాత అప్పుల కిస్తీలు, వడ్డీలకే చెల్లించాల్సి వస్తోందని, వాటికి తోడు కాంట్రాక్టర్ల పాత బిల్లులను చెల్లించాల్సి వస్తోందని ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క బదులిచ్చారు. 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. అప్పటివరకు ఉన్న అప్పుల భారం రూ.6,71,757 కోట్లని తేల్చింది. వాటికితోడు ఉద్యోగులకు సంబంధించి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని క్లియర్ చేయాలంటే మరో రూ.40,154 కోట్లు అవసరమని శ్వేతపత్రంలో వెల్లడించింది. ఇలా 2023 డిసెంబరు 20 నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, చెల్లించాల్సిన బిల్లుల మొత్తం కలిపి రూ.7,11,911 కోట్లుగా నిర్ధారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అప్పుల దూకుడు కొనసాగింది. మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ప్రభుత్వ పథకాలు, ఉద్యోగుల జీత భత్యాల చెల్లింపులు, పాత అప్పుల వడ్డీల చెల్లింపుల కోసం అప్పులు తెస్తున్నారు. కార్పొరేషన్ల పేర బడ్జెట్ ఆవల తీసుకుంటున్న అప్పులు కూడా భారీగానే ఉన్నాయి. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ద్వారా సేకరించిన అప్పు రూ.10 వేల కోట్లను మొత్తం ప్రభుత్వమే వినియోగించుకుంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పెడుతున్న ఖర్చు రూ.22,500 కోట్ల వరకు ఉంటే, వస్తున్న ఆదాయం, తెస్తున్న అప్పులు కలిపినా రూ.18 వేల కోట్లు దాటడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే పలు వేదికల మీద చెప్పారు. అంటే ప్రతి నెలా రూ.4,500 కోట్ల మేర ఆర్థిక లోటు ఏర్పడుతోంది. దీనిని పూడ్చుకొనే ప్రయత్నంలో భాగంగా భూములను తనఖా పెట్టి, కార్పొరేషన్లకు గ్యారెంటీలు ఇచ్చి అప్పులు తెస్తున్నారు. వాటికితోడు కేంద్ర ప్రభుత్వాన్ని అదనపు అప్పు కోసం అభ్యర్థిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాలను పునర్ వ్యవస్థీకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కవిత ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో 2023 డిసెంబరు 7 నుంచి 2024 నవంబరు 30 వరకు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రూ.52,118 కోట్ల అప్పు తీసుకున్నామని వెల్లడించింది. కార్పొరేషన్లు తీసుకున్న అప్పులు మరో రూ.61,991 కోట్లు ఉన్నాయని, ఎలాంటి గ్యారెంటీలు లేకుండా మరో రూ.10 వేల కోట్లను కూడా కార్పొరేషన్లు తీసుకున్నాయని వివరించింది. అంటే, రూ.1.24 లక్షల కోట్లన్నమాట. అయితే, ఏఏ కార్పొరేషన్లు ఎంతెంత తీసుకున్నాయన్న వివరాలు మాత్రం వెల్లడించలేదు. పౌర సరఫరాల సంస్థ వంటి కార్పొరేషన్లు ఏటా ధాన్యం సేకరణకు అప్పు తీసుకోవడం, అమ్మిన తర్వాత తిరిగి చెల్లించడం సాధారణంగా జరిగేదే. ఆ అప్పులు సాధారణంగా ప్రభుత్వానికి భారం కావు. ఇలాంటి అప్పులు ఎన్ని ఉన్నాయన్నది మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు. గత మూడు నెలల్లో తీసుకున్న అప్పుల్లో టీజీఐఐసీ ద్వారా భూమిని తనఖా పెట్టి తీసుకున్న రూ.10 వేల కోట్లు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీయూఎఫ్ఐడీసీ) తీసుకున్న రూ.1000 కోట్లు ఉన్నాయి. అన్ని అప్పులు కలిపి రూ.1,52,818 కోట్లకు చేరాయి. బీఆర్ఎస్ కాలం నాటి పాత అప్పు రూ.6,71,757 కోట్లతో కలుపుకొంటే ప్రస్తుతం రాష్ట్ర అప్పు రూ.8,24,575 కోట్లుగా తేలుతోంది.

## నేటి నుంచి అంగన్‌వాడీలూ ఒంటిపూటే!

### ఉదయం 8 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం

హైదరాబాద్, మార్చి 14: రాష్ట్రంలో అంగన్‌వాడీలను ఒంటి పూటే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం 8 గం.ల నుంచి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు అంగన్‌వాడీలను నడిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు శనివారం వెలువడనున్నాయి. శనివారం నుంచే రాష్ట్రంలో అంగన్‌వాడీలను ఒంటి పూట నిర్వహించనున్నారు. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగుతుండడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను ఒంటి పూట నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.మే నెలలో అంగన్‌వాడీ టీచర్‌లు, హెల్పర్లకు షిఫ్టుల వారీగా సెలవులు ఇవ్వనున్నారు. మే 1 నుంచి 15 వరకు టీచర్లకు సెలవు ఇస్తారు. ఆ సమయంలో హెల్పర్లే అంగన్‌వాడీలను పర్యవేక్షిస్తారు. ఇక మే 16 నుంచి 31వరకు హెల్పర్లకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించారు. మరోవైపు శుక్రవారం మంత్రి సీతక్క తన భద్రతా సిబ్బంది, కార్యాలయ, నివాస సిబ్బందితో కలిసి హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ రంగుల పండుగ వేడుకల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి కూడా పాల్గొన్నారు.



## నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి,మేరీకి నివాళులర్పించిన.. వైరా బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 14 (అక్షరంన్యూస్)**
వైరా మండల పరిధిలోని అస్మగుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కంచికచర్ల నాగేశ్వరావు మాతృమూర్తి కంచర్ల మేరీ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అస్మగుర్తి వెళ్లి పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మండల అధ్యక్షులు బాణా వెంకటేశ్వర్లు టౌన్ అధ్యక్షులు మద్దెల రవి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా క్రిష్ణార్జున రావు సైదా తోటకూర వీరబాబు యాదవ్ వారు నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించి, మేరీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## బ్రిడ్జిపై నుండి కింద పడ్డ వ్యక్తి తీవ్రంగా గాయాలు ఆస్పత్రికి తరలింపు




**ఓదెల/ పెద్దపల్లి మార్చి 14(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని గుంపుల రామభద్ర వంతెన పై నుండి టీజీ 22 31 33 గల బైక్ పై హోలీ పండుగ సందర్భంగా హనుమకొండ నుండి పెద్దపల్లి జిల్లా కాశి పల్లెకు బయలుదేరాడు ఈ తరుణంలో రామభద్ర వంతెన కాడికి రాగానే ప్రమాదవశాస్తూ బైక్ కింద పడడంతో తాను పక్కకు ఉన్న సైడ్ వాళ్ళను ఢీకొని మానేటివాగులో పడిపోయారు అతనికి స్వల్ప గాయాలు అవడంతో వెంటనే అక్కడున్న కొంతమంది దాన్ని గమనించి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆ యువకుడ్ని అంబులెన్స్ లో వైద్యం అందించేందుకు ఆసుపత్రికి తరలించారు వివరాలు తెలియాల్సి ఉంది

## రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్.హెచ్.పి.ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడుదశరథ్ నాయక్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 14 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.ధర్మసోత్.దశరథ్ నాయక్ తన నివాసం వద్ద. తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా. హోలీ పండుగ సందర్భంగా. అందరూ కలిసి రంగులు పూసుకొని డీజే తో లంబాడి పాటలతో స్టెప్పులు వేసుకుంటూ. గిరిజన సంప్రదాయ ప్రకారంగా నృత్యాలు చేస్తూ హోలీ పండుగను రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్.దశరథ్ నాయక్ నాగేశ్వరావు నాయక్, సైదా నాయక్, పేమియా నాయక్, శంకర్ నాయక్, చిన్ని బాయి, లక్ష్మణ్ నాయక్, శాంతి బాయి ధోళి బాయి పార్వతి బాయి, నాగరాజు, స్వప్న బాయి, శిల్పా బాయి, సింధు భాయి, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా హోలీ సంబరాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు.ఈ హోలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈహోలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు.ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ,బాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్శింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్ , ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా హోలీ వేడుకలు..

### హోలీ రంగుల కేళి అంటూ యువత చిందులు..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 14 (అక్షరంన్యూస్)**
వైరా మండలంలోని మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా హోలీ పండగను ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవంగా జరుపుకునే రంగుల పండుగను సంతోషంగా ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు హోలీ ఉత్సవాల్లో ఉల్లాసంగా పాల్గొని జరుపుకున్నారు ముఖ్యంగా యువత జోష్ తో హోలీ సంబరాలు మునిగితేలేరు వయసుతో సంబంధం లేకుండా రంగులు పండుగలు నిర్వహించారు. వైరా పట్టణంలోని యువకులు చిన్నారులు తీన్మార్ డాన్స్ లతో ధూమ్ దాముగా అందరు కలిసి కేకలు కేరింతలతో రంగులు జొల్లుకుంటూ అందరూ ఒకే చోట చేరి హోలీ రంగులు పూసుకుంటూ డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ తమ స్నేహితులతో హోలీ రంగుల కేళి అంటూ హోలీ పాటలు పాడుకుంటూ ఆనందంగా సంబరంగా రంగులవేడుకలు జరుపుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక మహిళలు యువకులు రంగులు చల్లుకొని ఉట్టి కొట్టే కార్యక్రమంలో ద్రమ్ములు కొద్ది రంగు నీళ్ళతో ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. గురువారం కామ దహనం శుక్రవారం హోలీ పండుగ జరుపుకున్నారు. వైరాలోని ప్రతి వార్డులో సంబరాలు జరుపుకున్నారు హోలీని కాముని పున్నమని పిలుస్తారని సాధారణంగా హోలీ శీతాకాలంలో చివరిలో ఫిబ్రవరి లేదా మార్చి నెలలో పాల్గొన మాసంలో పౌర్ణమి రోజున వస్తుంది కొన్ని రోజుల తర్వాత బహుజన పంచమితో పండుగను ముగిస్తారు వసంత రుతువు ప్రారంభం కావడంతో చెట్లు ఆకులు రాలి చిగురిస్తాయి. ఈ కాలంలో చెట్లు వివిధ రకాల పూలు పోసి మోదుగు చెట్లు పూలు ఎర్రగా అందంగా కనిపిస్తాయి సహజ సిద్ధమైన రంగులు తయారు చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ జరుపుకుంటారు. మన జీవితం రంగుల మయం కావాలని ఎన్నో కష్టాలు నష్టాలు బాధలు కన్నీళ్లు ఒడిదుడుకులు ఇన్ని వచ్చిన ఎదుర్కొంటూ జీవితంలో నిలబడితే మన జీవితం అంతా రంగుల మయం అవుతుందని పెద్దలు చెబుతున్నారు. భారతదేశ సంస్కృతిలో భాగంగా హోలీ అని హిందూ ధర్మం లో పండుగ కు పరివారం ఉందని అంటారు. బాలకృష్ణుని పాల్గొనమాసం పూర్ణిమ తిధిలో ఉయ్యాలో వేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి..



హోలీ రోజున శ్రీకృష్ణుడు ప్రతిమను ఉయ్యాలో వేసి డోలిక ఉత్సవం జరుపుతారని ఈ హోలీ రోజున శ్రీకృష్ణుడు రాధను ఉయ్యాల్లో పెట్టి రంగులు పులిగినట్టుగా కూడా చెబుతుంటారు. హోలీ పర్వదినం సందర్భ ంగా హిందూ సాంప్రదాయంగా దేవాలయాల్లో పూజలు గోమాతకు పూజలు నిర్వహించారు. హోలీ వేడుకల్లో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మి వైరా లయన్స్ క్లబ్ ల అధ్యక్షులు చింతల పూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ రంగులు హోలీ మీ జీవితంలో ఆనందాలు తేవాలని అందరి జీవితాలు రంగుల మయం కావాలని కోరుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియ జేశారు. సహజ సిద్ధమైన రంగులతో వసంతోత్సవం రంగుల పండుగను పట్టణ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారని వారన్నారు.





## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన.. వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 14( అక్షరంన్యూస్)**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే అంతవరకు ఎలాంటి ప్రభుత్వ నియామకాలు చేపట్టవద్దని ప్రభుత్వ ఫలితాలను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైరా మండల కేంద్రంలో రింగ్ రోడ్డు సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మూడో రోజుకు నిరసన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది . ఈ దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోట కోటి మాదిగ, మండల ఇంచార్జ్ కలిసా రమేష్ మాదిగ , పీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంకన్న మాదిగ, జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశులు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి బాబురావు మాదిగ, మండల ఉపాధ్యక్షులు మోదుగు రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు తేలూరి పుల్లారావు మాదిగ సీనియర్ నాయకులు అయినాల కనకరతం మాదిగ, నారపోగు లక్ష్మణరావు మాదిగ, గద్దల కమలాకర్ రావు మాదిగ, ఎక్కిరాల బాబురావు, మాదిగ , మోస్ట్ సీనియర్ నాయకులు పమ్మి తిరుమలరావు మాదిగ, నల్లగట్ల బాబు మాదిగ, కన్నెగంటి పెద్ద హుస్సేన్ మాదిగ, కన్నెగంటి చిన్న విషయం మాదిగ, పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతును నొక్కడమేనా బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 14 (అక్షరంన్యూస్)**
అసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికమని, స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్యేనని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు సస్పెన్షన్ వేటును ఖండిస్తూ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డి గొంతు నొక్కిఏదో సాధిస్థామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచనే అన్నారు. తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని ఆయన తెలిపారు. ప్రజాపాలనలో ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## హోలీ సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో పూజల్లో పాల్గొన్న.. రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (అక్షరంన్యూస్)**
హోలీ సందర్భంగా పెద్దమ్మతల్లి గుడిలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం – కేశవపురం లోని పెద్దమ్మతల్లి దేవాలయంలో, నూతనంగా నిర్మించిన శివాలయం దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. కొత్వాల మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, దారా చిరంజీవి, బానోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలి.. రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (అక్షరంన్యూస్)**
సప్త వర్ణాల రంగులతో జరిపే పండుగ హోలీ అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి ప్రజలు, పిల్లలు వెళ్లి, కొత్వాల కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక, శాంతి, సౌభ్రాత్రత్వానికి ప్రతీక హోలీ వేడుక అని కొత్వాల అన్నారు.

## రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్..








**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14( అక్షరంన్యూస్)**
ఖమ్మం : ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డా అరుణ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిఐ అంజలి , 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , భాజిని వీరయ్య లు పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు . అనుకున్న దాన్ని ఆచరణ పెట్టి ఒక మార్గంలో నడవాలని ఉద్దేశంతో మహిళలందని ఏకం చేసి ఇంత చక్కటి ప్రోగ్రాం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఏ ఇంట్లో స్త్రీలు ఉంటారో ఆ ఇంటిని లక్ష్మీదేవి వరిస్తుందని , పురుషులతోపాటు అన్నిట్లో సమానంగా ఉంటూ ఎన్నో కష్టలు దాటుకుని ముందడుగు వేసుకుంటూ కుటుంబం అనే బాధ్యతను మోస్తూ సంసారాన్ని , కుటుంబాన్ని సక దిద్దుకుంటూ మహిళలు ఉంటారు . ఆడవాళ్లగా పుట్టడం దేవుడు మహిళలకు ఇచ్చిన ఒక గొప్ప వరమని , స్త్రీ లేనిదే జననం లేదని , స్త్రీ అంటే ఒక మహాశక్తి అని స్త్రీలకు ఏ అన్యాయం జరిగినా మహిళలందరూ ఏకమై పోరాడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సెక్రెటరీ దొడ్డ భవాని , ట్రెజరర్ సోయం శైలజ , సింగర్ కొమరం సాంజిత , పడిగా హైమావతి , కనితి భవాని , విజయ , భరతనాట్ కళాకారుని గొగ్గుల నీలిమ , ప్రొఫెసర్ నరసమ్మ , డాక్టర్ సూరమ్మ , కుర్సం సీతారాములు , అరుణ్ , చంద్రయ్య , వజ్రామారావు , పెనక స్వామి , దొడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన కాదు

# నియంతృత్వ పాలన

### భయంతోనే బిఆర్ఎస్ గొంతునొక్కే ప్రయత్నం

### బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్



**పెద్దపల్లి టౌన్ మార్చి 14 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కాదు ఇది నియంతృత్వ పాలనా అని ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం ఏంటి అని బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ ప్రశ్నించారు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉప్పు రాజ్ కుమార్ పట్టణ అధ్యక్షులు అదేవిధంగా శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ ఎలిగేడు నాయకులు తానిపర్తి మోహన్ రావు మాట్లాడుతూ 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించిన విషయాలపై అసెంబ్లీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తున్నామన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లతో అసెంబ్లీలో అకారణంగా జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజలను వంచించి పార్టీ గద్దెనెక్కిందో అధికారం వచ్చాక ఆ ప్రజలకు ఎటువంటి న్యాయం చేయకుండా ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చిన 420 హామీలపై నిలదీస్తున్న క్రమంలో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు 6 గ్యారంటీల పేరిట 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసంపై ప్రజలు బయట ప్రశ్నిస్తే కేసులు అరెస్టులు అసెంబ్లీలో అడిగితే సస్పెండ్లు ఇది ప్రస్తుత కాంగ్రెస్ పరిస్థితి అని పేర్కొన్నారు అబద్ధాల హామీలను ప్రతి బిడ్డకు తెలియజేసే విధంగా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు మహిళా తల్లులకు ఇస్తా అన్న 2500 ఎక్కడ అని పెన్షన్లు 2000 బదులు 4000 హామీ ఎక్కడుంది అని ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసింది కేసీఆర్ అనేది ఎంత సత్యమో తెలుసుకోవాలన్నారు నేడు రాష్ట్రములో అభివృద్ధి చిన్నాభిన్నమవుతుంది అనేది కూడా అంతే నిజం రేపు రాబోయే రోజుల్లో తిరిగి కేసీఆర్ వచ్చి అభివృద్ధిని తిరిగి ముందుకు తీసుకువెళ్తాడని విషయాన్ని తెలియజేస్తున్నామన్నారు రైతులు పంటలకు సరైన నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయంపై కాంగ్రెస్ నాయకులు నోరు మెదపడం లేదన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వృక్షాలు నరకడం..కోన కార్పస్ మొక్కలు తొలగించకపోవడం

### వ్యర్థాలు గ్రామంలోనే దహనం చేయడం
### వ్యర్థాలను డంప్ హౌస్ ఉండగా అక్కడకు తరలించకుండా చెరువుల్లో చేయడం
### గ్రామ పంచాయతీ అధికారి తీరు
### జిల్లా అధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలి -కోరుతున్న ప్రజలు






**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ మార్చి తల్లాడ 13 (అక్షరంన్యూస్)**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, కోనో కార్పస్ మొక్కలతో హాని జరుగుతుందని వాటిని తొలగిస్తామని ఈవో సుమారు సంవత్సరం క్రితం స్టేట్మెంట్ ఇచ్చి ఇంతవరకు తొలగించలేదు, డివైడర్లపై సూచిక బోర్డులు, ఏర్పాటు చేశారు. కానీ అవి ధ్వంసం అయ్యాయి. వాటిని పునరుద్ధరించలేదు, గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న వృక్షాలను అభివృద్ధి పేరుతో నరికి వేయడం పర్యావరణానికి ముప్పు కలిగించడం, పర్యావరణానికి హాని కలిగించారు, డంపింగ్ యార్డ్ కు తరలించాల్సిన చెత్తాచెదారాలను డంపింగ్ యార్డ్ కి తరలించకుండా చెరువుల్లో డంపు చేసి చేతులు దులుపుకుంటున్నారు, చెత్తాచెదారాలను బయటకు తరలించకుండా గృహ సముదాయాల మధ్యలోనే దగ్ధం చేస్తున్నారు, డ్రైనేజీలలో మురిగినీరు చేరి పందులు బోర్లతో దోమలు అభివృద్ధి చెందుతూ, ప్రజల రోగాల పాలవుతున్నారు, ఇవి ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, అని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీ పరిపాలన పరిపాలన సక్రమంగా చేయాలని వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లోనే వేయాలని, వృక్షాలను నరికి పర్యావరణాన్ని దెబ్బతీసిన కార్యదర్శి పై తగిన చర్య తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్ హైదరాబాదు నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో

# శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (అక్షరంన్యూస్)**

తెలంగాణ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ వారిద్వారా నిరుద్యోగ బిసి యువతి యువకులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హకీంపేట్ హైదరాబాదు నుండి ఉచిత డ్రైవింగ్ కోర్సులో HMV (హెవీ మోటార్ వాహనం) మరియు LMV (తేలికపాటి ఓటర్ వాహనం) శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానించుచున్నది.

ఈ డ్రైవింగ్ HMV మరియు LMV శిక్షణ కాల వ్యవధి 38 రోజులు (అనగా 304 గంటలు ) ఈ శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రవాణా సంస్థ అర్హత కలిగిన అభ్యర్థులను పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందిస్తుంది. అభ్యర్థులకు ఉచిత భోజనము మరియు వసతి సౌకర్యం అకింపేట హైదరాబాదులోని TA & ZSTC (TGRTC) ద్వారా అందించబడుచున్నది. అర్హత ప్రమాణాలు :

1. వయస్సు కాలం:
18 నుండి 45 సంవత్సరాల వరకు LMVకొరకు
0 నుండి 45 సంవత్సరాల వరకు HMV కొరకు
2. విద్యార్హత: ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణత
3. పత్రాలు / సర్టిఫికెట్లు తప్పనిసరి:( 1)ఆధార్ కార్డు, ( 2). కుల ధ్రువీకరణ పత్రం (3). ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతం రూ 1.5 లక్షలు , పట్టణ ప్రాంతం రూ 2.00 లక్షలు – ఒక సంవత్సరం క్రితం సర్టిఫికెట్ ,( 4). 3 పాస్ పోర్ట్ ఫోటోలు ?-(5) – లెర్నింగ్ లైసెన్స్అభ్యర్థులకు మరియు HMV లెర్నింగ్ లైసెన్స్ (LLR)- HMV% అభ్యర్థులకు.

ఆసక్తి కలిగిన నిరుద్యోగ బిసి యువతీ యువకులు అభ్యర్థులు ఖమ్మం జిల్లా బీసీ అభివృద్ధి కార్యాలయానికి 15 -03-2025 నుండి 31-03-2025 వరకు ఆఫీసు పని వేళలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంబంధిత సర్టిఫికెట్లు మరియు దరఖాస్తు ఫారం సమర్పించవలసిందిగా కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వెనుకబడిన తరగతులు యువతీ యువకులు ట్రాన్స్ జెండర్లు వినియోగించు కోవలసిందిగా వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్యపట్టు తెలియజేసినారని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి జ్యోతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వైరా లయన్స్ కంటి ఆసుపత్రి నందు సంపూర్ణ గ్లోకోమా వైద్యం




**(నీటికాసులు ) సంపూర్ణ వైద్య సేవలు..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 14 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ కంటి ఆసుపత్రి నందు గ్లూకోమా చికిత్స( నీటి కాసులు) సంపూర్ణ గ్లోకామా పరీక్షలు మరియు గ్లోకోమా వైద్యం కంటిలోని ఒత్తిడిని Applanation. Tonometer ద్వారా వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. YAG.PL ద్వారా గ్లూకోమా నీటికాసులు నిర్ధారణ Gonilo. scopy ద్వారా కూడా గ్లోకోమా నిర్ధారణ చేయబడునని గ్లూకోమా నిశ్శబ్దంగా అంద త్వానికి దారితీస్తుందని కావున ప్రతి ఒక్కరూ కూడాప్రతి ఆరు నెలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలిఅని తెలిపారు. దీర్ఘకాలంగా మందపాటి కంటి అద్దాలు వాడుతున్న వారు మరియు బీపీ షుగర్ ఉన్నవారు ఏడాదికి ఒకసారి గ్లూకోమా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా అడ్వాన్స్ లేజర్ ద్వారా కంటి శుక్లాలు ఆపరేషన్ చేయబడునని ఎస్ ఐ సి ఎస్ సర్జరీ ద్వారా కంటి శుక్లాల ఆపరేషన్ సదుపాయం కూడా ఉందని తెలిపారు కంటి ఆపరేషన్ తర్వాత వచ్చే పోర పిసిఓ ను యాగ్ కెపాసిటోని లేజర్ ద్వారా తొలగించబడునని తెలిపారు కావున గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గ్లోకోమా పరీక్షలు చేయించుకోవాలని నిత్యం అందుబాటులో వైరా లో కంటి ఆసుపత్రి లో వైద్యం అందిస్తుందని సదవకాశాన్ని అందరూ ఉపయోగించవలసిందిగా అనుభవం కలిగిన డాక్టర్ల బృందం చే సంపూర్ణ కంటి వైద్య సేవలు లభించునని నిర్వాహకులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ 2020 లో ప్లాట్‌ను క్రమబద్ధీకరించుకోవాలి

### ... ప్రయోజనాలు వినియోగించుకోవాలి
### ... పెద్దపల్లి జిల్లా పంచాయతీ వీర బుచ్చయ్య

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 14 అక్షరం న్యూస్**



2020లో ఎల్ఆర్ఎస్ కోసం వెయ్యి రూపాయలు చెల్లించిన లబ్ధిదారులు పూర్తి డబ్బులు చెల్లించి తమ ప్లాటును క్రమబద్ధీకరించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. దీనివల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన వివరించారు. డిపిఓ మాటల్లోనే...

1.రెగ్యులరైజేషన్ స్కీమ్ రుసుముపై 25% రాయితీ పొందండి.
2.రెగ్యులరైజ్డ్ ప్లాట్‌లకు భవన నిర్మాణ అనుమతిని మరియు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ మరింత సులభంగా మరియు త్వరగా పొందండి.
3.మార్కెట్ విలువను తాజా మార్కెట్ రేటు కంటే డాక్యుమెంట్ విలువ ఆధారంగా అంచనా వేస్తారు. దీని వలన ఈ స్కీం లో ప్రయోజనం జరుగుతుంది.
4.బ్యాంక్ లోన్ ప్రాసెసింగ్ సమయంలో ప్రయోజనాలను ఆస్వాదించండి.
5.భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు 33% జరిమానా ఛార్జీలు చెల్లించకుండా ఉండండి.
6.ప్లాట్‌ను విక్రయించే సమయంలో ప్రొసీడింగ్‌లతో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోండి.
7.రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగినప్పుడు, 14% ఓపెన్ స్పేస్ ఛార్జీలు కూడా పెరుగుతాయి, కాబట్టి మీరు ఇప్పుడే %ా=ా% పూర్తి చేయడం ద్వారా భారీ మొత్తాన్ని చెల్లించకుండా ఉండగలరు. 8.ప్రొసీడింగ్‌లను పొందడం అంటే ప్లాట్‌ను చట్టబద్ధంగా అధికారం పొందినట్లే.

## మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి....

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు
### మంచుకొండ లిఫ్ట్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ రఘునాథ పాలెం, మార్చి 14 (అక్షరంన్యూస్)**

రైతులకు సాగునీరు అందించే మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, ల్యాబ్, ప్రెజర్ మెయిన్స్, కంట్రోల్ ప్యానెల్స్, మోటార్ల ఏర్పాటు వంటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ, డిఈ లు జరుగుతున్న పనుల పురోగతిని మంత్రికి వివరించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకానికి సంబంధించి మిగిలి ఉన్న ప్రెజర్ మెయిన్స్ పనులు మార్చి 25 లోపు పూర్తి చేస్తామని, మార్చి 17 నాటికి మొదటి స్లాబ్ నిర్మాణం అయిపోతుందని, ఆ తదుపరి నాగార్జున సాగర్ కాలువ నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా పనులు చేపడతామని అన్నారు. రైతులతో ఎటువంటి సమస్య లేకుండా సమన్వయం చేసుకుంటూ ఉండాలని, రైతుల పంటలకు నష్టం జరగకుండా పనులు వేగవంతం కావాలని మంత్రి అన్నారు. ఈ తనిఖీలలో మంత్రి వెంట నీటి పారుదల శాఖ ఈఈ అనన్య, డీఈఈ ఝాన్సీ, ఏఈఈ శ్రీరామ్, రాజీవ్ గాంధీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 సాధించిన గోపాలరావును

### అభినందించిన బీపీ నాయక్.. జాతీయస్థాయిలో అత్యున్నత ఉద్యోగాలు సాధించే సత్తా మన గ్రామీణ యువతకు ఉంది: బీపీ నాయక్.. నిర్దేశమైన లక్ష్యం..సరైన ఏకాగ్రత పట్టు వీడని ప్రయత్నం తో ఏదైనా సాధ్యమే..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 14 (అక్షరంన్యూస్)**



బోనకల్: బోనకల్ మండలం జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను శుక్రవారం శాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత బిపి నాయక్. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత, పట్టుదలతో కూడిన ప్రయత్నం , నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో అనమర్ది వెంకటేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



**ఓదెల/పెద్దపల్లి. మార్చి 14(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని వివిధ గ్రామాల్లో హెూలీ పండుగ అంబరాన్ని అంటిన సంబరాలు హెూలీ పండుగ సందర్భంగా యువత చిన్న పెద్ద కలిసి రంగుల హరివిల్లు లో నిమగ్నమై ఒకరికొకరు పై రకరకాల రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు పొత్కపల్లి గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు నిర్వహించుకున్నారు అదేవిధంగా వివిధ గ్రామాల కూడలిలో యువత కేరింతల కొడుతూ హెూలీ పండుగను జరుపుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు

# వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలోమజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 14 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ నంబూరి రామారావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం 13 వార్డులోని ఎండిఓ ఆఫీస్ దగ్గర ఉన్న కాలనీవాసులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మా అన్న కీర్తిశేషులు నంబూరు మధు స్ఫూర్తితో లయన్స్ క్లబ్ లో చేరానని తద్వారా క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు అందించానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నంబూరి రామారావు పుట్టినరోజు పురస్కరించుకొని లయన్స్ సభ్యులందరూ కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు జిల్లా కమిటీ సభ్యులు వై బుచ్చి రామారావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ నల్లమోతు లక్ష్మీనారాయణ రాయపూడి నారాయణరావు మాదినేని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనాపూర్‌లో ఉప ఎన్నిక రావడం... బిఆర్ఎస్ గెలవడం ఖాయం

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 14:**

సీఎం రేవంత్ రెడ్డి 16న స్టేషన్ ఘనాపూర్ రావడాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని, ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల ఇన్చార్జి వై.కుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగ హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో తన కూతురు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ లో చేరి ప్రజలను మరొక్కసారి మోసం చేయడానికే, బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి డబ్బులు లేవని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుండగా, నియోజకవర్గంలో మాత్రం రూ.800 కోట్లతో పలు అభివృద్ధి పన లకు 16న శంకుస్థాపన చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గొప్పగా చెప్పుకోవడం ఎంత వరకు



సమంజసమని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో స్టేషన్ ఘనాపూర్ లో ఉప ఎన్నిక రావడం, బీఆర్ఎస్ గెలువడం ఖాయమ ని దీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, లోక్కుంట్ల సృజన్. కావటి రాజయ్య, ముక్క పరుశరాములు, కొర్ర రాజేందర్ నాయక్, తిప్పారపు బాబురావు. శ్రీనివాస్, దుబ్బాక హరీష్, బాలరాజు, రఘురాం, రంజాన్, మహేందర్, నర్సింహులు, ముప్పిడి సాంబ, యాదగిరి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూలీ సంబరాలు....

## గోపాలరావుపేట గ్రామంలో హెూలీ ఆడుతున్న చిన్నారులు ....



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక,మార్చి 14(అక్షరం న్యూస్):**

మండల లోని గ్రామ గ్రామాన పిల్ల పెద్దలు తారతమ్యం లేకుండా హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించి రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. శుక్రవారం హెూళీ పండుగ సందర్భంగా గోపాలరావుపేట గ్రామంలో ఒకరినొకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సురక్షితమైన రంగులు చల్లుకున్నారు పిల్లలు పెద్దలు ఆనందంలో మునిగిపోయారు. పోలీసు శాఖ నిబంధనలు అతిక్రమించకుండా పినపాక మండల ప్రజలు హెూళీ సంబురాలు సురక్షితమైన కలర్లతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కొంపెల్లి సంతోష్ , నట్టి వీరబాబు, బుస్సి మణి కిరణ్, గ్రామ పెద్దలు ఊడుగుల ఐలయ్య,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో హెూలీ వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 14:**

మండలంలో హెూలీ.. రంగోలీ పండుగను ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందోత్సాహాల మధ్య హెూలీ జరుపుకున్నారు. కోడి గుడ్లు పగులగొట్టి వివిధ రకాల రంగులను చల్లుకుంటూ రంగోలీ పండుగ సంబరాలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆనందోత్సాహాల మధ్య ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు సభ్యులు హెూలీ పండుగ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీమహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ జోనల్ చైర్మన్ కూరెల్లి పెద్దఉపేందర్. శ్యాంశెట్టి శంకరయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, బచ్చు చిరంజీవులు, పడకంటి రవిందర్, బెలిదే శ్రీనివాస్. పల్లా వెంకటరమణ, గందె రవిందర్, బచ్చు శేషాద్రి, గందె లిరిల్ కుమార్, గౌరిశంకర్, మొగిలిపల్లి నాగరాజు, ఓరుగంటి శంకర్ లింగం,రాజేశ్వర్, శ్యాంశెట్టి శ్రీనివాస్, వేదకుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పులిహెూర ప్యాకెట్‌ల పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 14:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ మనవరాలు జశ్విత జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా స్థానిక బస్టాండ్ ఆవరణలో అవసరార్థులకు పులిహెూర 200ప్యాకెట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో కూరెల్లి వేద కుమార్, కూరెల్లి వినయ్ కుమార్, క్లబ్బు పూర్వ అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం..



**హైదరాబాద్ -( అక్షరం న్యూస్) ప్రతినిధి**

తెలంగాణలో తొలి జీబీఎస్ మరణం నమోదు అయింది. సిద్దిపేట జిల్లా సీతారాంపల్లికి చెందిన 25 ఏళ్ల మహిళ..ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందింది. ఆమెకు ఐదేళ్లలోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకు ఇటీవల కుమార్తె జన్మించింది. కుమార్తె జన్మించిన తర్వాత నెల రోజుల కిందట నరాల నొప్పులతో అనారోగ్యం బారిన పడింది. దీంతో కుటుంబ సభ్యులు సిద్దిపేట, హైదరాబాద్‌లోని నిమ్స్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. ఇలా ఆమె వైద్యానికి లక్షలు ఖర్చు చేశారు. అయినా ఫలితం లేకుండాపోయింది. చివరికి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయారు.మహారాష్ట్రలోని పుణెలో జీబీఎస్ కారణంగా పలువురు మృతి చెందారు. ఇప్పటికే చాలా మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ వ్యాధితో మరణం సంభవించడం ఇదే మొదటిదని వైద్యులు తెలిపారు. జీబీఎస్ వ్యాధి సోకిన వారిలో శరీరమంతా తిమ్మిరిగా అనిపిస్తుందని.. తీవ్రమైన జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఈ జీబీఎస్ వ్యాధి గురించి ప్రజలు ఆందోళకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. బాధితుల్లో కొన్ని వారాల పాటు వ్యాధి లక్షణాలు ఉంటాయి. చికిత్సతో బాధితులకు నయం చేయొచ్చని అంటున్నారు.బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగ నిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది అని వైద్యులు తెలిపారు.ముఖ్యంగా నరాలపైనే జీబీఎస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.




**అన్నీ మంచి శకునములే..!**

**దిగొచ్చిన ధరలు..**

**పుంజుకున్న పారిశ్రామికం**

**7 నెలల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం**

**ఫిబ్రవరిలో 3.61 శాతానికి పరిమితం**

**జనవరిలో 5 శాతానికి పారిశ్రామికోత్పత్తి సూచీ**

న్యూఢిల్లీ: దేశంలో ధరల మంట తగ్గుముఖం పట్టగా.. పారిశ్రామిక వృద్ధి పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత నెలలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 7 నెలల కనిష్ఠ స్థాయి 3.61 శాతానికి దిగొచ్చింది. కూరగాయలు, కోడి గుడ్లు, ప్రోటీన్ ఉత్పత్తులు, పాలు, వాటి ఉత్పత్తుల ధరలు తగ్గడం ఇందుకు ప్రధానంగా దోహదపడింది. ద్రవ్యోల్బణం జనవరి నెలలో 4.26 శాతం ఉండగా గత ఏడాది ఫిబ్రవరిలో 5.09 శాతంగా ఉంది. గత ఏడాది జూలైలో ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన కనిష్ఠ కట్టడి స్థాయి 4శ సమీపానికి దిగొచ్చిన ద్రవ్యోల్బణం తిరిగి ఆ స్థాయి కన్నా దిగువకు తగ్గడం ఇదే ప్రథమం. అయితే గత ఏడాది నవంబరు నుంచి ద్రవ్యోల్బణం ఆర్‌బీఐ కట్టడి (2శ ఎగువకు లేదా దిగువకు సద్దుబాటుతో 4శ) పరిధిలోనే కదలాడుతూ వస్తోంది.

వడ్డీపోటు మరింత తగ్గే చాన్స్..ద్రవ్యోల్బణం 4 శాతం దిగువకు జారుకోవడంతో కీలక రెపోరేట్లు మరింత తగ్గే అవకాశాలున్నాయని విశ్లేషకులంటున్నారు. వచ్చే నెల 9న ఆర్‌బీఐ తదుపరి ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించనుంది. ఆ సందర్భంగా రెపోరేటును మరో పావు (0.25) శాతం తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అదే జరిగితే రెండు నెలల వ్యవధిలోనే ఇది రెండో కోత అవుతుంది. ఫిబ్రవరి సమీక్షలో ఆర్‌బీఐ రెపోరేటును పావు శాతం తగ్గించింది. దాంతో రెపో 6.25 శాతానికి జారుకుంది. ఇప్పుడు మరో పావు కోత పెడితే రెపో రేటు 6 శాతానికి దిగివస్తుంది. తద్వారా రెపో ప్రామాణిక గృహ, వాహన, వ్యక్తిగత రుణాల వడ్డీరేట్లతోపాటు ఈఎంఐల భారం సైతం తగ్గే అవకాశం ఉంటుంది. ఏప్రిల్‌తో పాటు జూన్ లేదా ఆగస్టు సమీక్షలో రెపోరేటును మరో 0.25 శాతం తగ్గించే అవకాశాల్లేకపోలేవని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితీ నాయర్ అంచనా వేశారు.తయారీ రంగం జోరు.. తయారీ రంగం దన్నుతో జనవరి నెలలో పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 5 శాతానికి పెరిగింది. అంతేకాదు, 2024 డిసెంబరు ఐఐపీని సైతం ప్రభుత్వం తొలుత అంచనా వేసిన 3.2 శాతం నుంచి తాజాగా 3.5 శాతానికి పెంచింది. ఐఐపీ గత ఏడాది జనవరిలో 4.2శ ఉండగా వర్తమాన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి నెలల మధ్య కాలంలో కూడా అదే స్థాయిలో ఉంది. అయితే 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి నెలల్లో నమోదైన 6 శాతం కన్నా ఇది తక్కువే. తయారీ రంగంలో వృద్ధిరేటు గత ఏడాది జనవరితో పోల్చితే 3.6 శాతం నుంచి 5.5 శాతానికి పెరిగింది. అయితే గనుల రంగంలో మాత్రం ఉత్పత్తి 6 శాతం నుంచి 4.4 శాతానికి క్షీణించింది. ఒకపక్క ప్రపంచం మొత్తాన్ని ట్రంప్ సుంకాల హెచ్చరికలు అతలాకుతలం చేస్తున్న వాతావరణంలో మన దేశంలో స్థూల ఆర్థిక గణాంకాలు మెరుగుపడడం ఆనందదాయకమని, రాబోయే సవాళ్లను ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు ఇవి దోహదపడతాయని అసోచాం అంటోంది.

# ఏపీకే ఫైల్స్‌తో జాగ్రత్త



నేడు అంతటా డిజిటల్ బ్యాంకింగే. అందరికీ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడంతో స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. అయితే ఇదే.. సైబర్ మోసగాళ్లకు కూడా చేతినిండా పని దొరికేలా చేస్తున్నది. ఖాతాదారుల అమాయకత్వం, ఏమరుపాటే ఈ కేటుగాళ్ల పెట్టుబడి. రోజురోజుకూ సరికొత్త వ్యూహాలతో స్కాములకు తెగబడుతున్నారు. మోసపోయామని బ్యాంకుల వద్దకు పరుగులు పెడుతున్నవారెందర్నో మనమూ చూస్తూనే ఉన్నాం. దీంతో బ్యాంకర్లు కస్టమర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎస్బీఐ, పీఎన్‌బీతోపాటు.. ప్రైవేట్ రంగ బ్యాంకులు ఐసీఐసీఐ, యాక్సిస్ మరికొన్ని తమతమ ఖాతాదారులకు సూచనలు, సలహాలు అందజేస్తున్నాయి.మొబైల్ ఫోన్లకు వచ్చే అనవసరపు మెసేజ్‌లు, లింక్‌లపై క్లిక్ చేయవద్దని.. ఓటీపీలు, డెబిట్/క్రెడిట్ కార్డు నెంబర్ల పిన్ నెంబర్లు, ఇతరత్రా సమాచారం ఎవరికీ ఇవ్వరాదని కోరుతున్నాయి. ఈ తరహా మెసేజ్‌లు, కాల్స్‌పై దగ్గర్లోని బ్యాంక్ శాఖల్లో ఫిర్యాదు కూడా చేయవచ్చని చెప్తున్నాయి. ఇక గుర్తుతెలియని యాప్‌ల జోలికి వెళ్లరాదని, వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవద్దని కూడా సలహా ఇస్తున్నాయి. రివార్డు పాయింట్లతో ఉచ్చులోకి దించాలని చూసిన మోసగాళ్ల ఎత్తును కనిపెట్టి ఇటీవలే ఎస్బీఐ తమ ఖాతాదారులను అప్రమత్తం చేయడం గమనార్హం. మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌తో పని జరుగడం లేదనుకున్న కేటుగాళ్లు.. ఇప్పుడు యాప్‌ల ద్వారా ముందుకెళ్తున్నారు. ఏపీకే ఫైల్స్‌తో తెలియకుండానే మొబైల్ కస్టమర్లను ముంచేస్తున్నారు.ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే) ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్టు ఎస్బీఐ, ఐసీఐసీఐ, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు తమ ఖాతాదారులను హెచ్చరిస్తున్నాయి. ఆండ్రాయిడ్ ఎకోసిస్టమ్.. తమ యూజర్లు ప్లే స్టోర్ నుంచి థర్డ్ పార్టీ మొబైల్ యాప్స్‌నూ ఇన్‌స్టాల్ చేసుకొనేందుకు అనుమతిస్తుంది. ఈ వెసులుబాటే ఆండ్రాయిడ్ యూజర్లను హ్యాకర్లు దోపిడీ చేసేందుకు కలిసొస్తున్నది. ఏపీకే లేదా ట్రోజనైజింగ్ ద్వారా ఓ చట్టబద్ధమైన యాప్ ఇన్‌స్టాల్ చేసి యూజర్లను బురిడీ కొట్టిస్తున్నారు. దీనిపై ఎస్బీఐ తమ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో 'ఎస్బీఐ రివార్డు పాయింట్లను రిడీమ్ (గెల్చుకోవడం లేదా పొందడం) కోసం వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా బ్యాంక్ ఖాతాదారులకు మోసగాళ్లు ఏపీకేలు పంపిస్తున్నారు. దయచేసి గుర్తుంచుకోండి ఎస్బీఐ ఎప్పుడూ ఏ లింకులు లేదా ఏపీకేలనూ వాట్సాప్, మెసేజ్‌ల ద్వారా ఖాతాదారులకు పంపించదు. వాటిపై క్లిక్ చేయవద్దు. గుర్తుతెలియని ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దు' అని పోస్ట్ చేసింది.మోసపోతాం ఇలా..1. బ్యాంక్ ఖాతాదారులు తమ స్మార్ట్‌ఫోన్లలో హానికరమైన ఏపీకేలను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా హ్యాకర్ల ఉచ్చులో తొలుత చిక్కుకుంటారు. ఈ ఏపీకేలను ఇన్‌స్టాల్ చేసుకునేలా మోసగాళ్లు రకరకాల ఇంజినీరింగ్ వ్యూహాలనూ అమలు చేస్తూ ఉంటారు. 2. ఏపీకేపై క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు ఇది ప్రమాదం అంటూ ఎన్నో గుర్తుతెలియని సందేశాలు వెంటవెంటనే మొబైల్‌కు వస్తాయి.

ఇందులో కెమెరా, మైక్రోఫోన్, లొకేషన్, కాంటాక్ట్స్, ఎస్ఎంఎస్ తదితర అనుమతులు అవసరమని కూడా ఉంటుంది. 3. అన్ని అనుమతులూ ఇస్తూ మొబైల్ వినియోగదారులు ఏపీకేను ఇన్‌స్టాల్ చేసుకుంటే.. హ్యాకర్లు తమ హ్యాకింగ్ డివైజ్‌లపై సదరు మొబైల్‌ఫోన్‌ను గుప్పిట్లోకి తీసుకుంటారు. ఆపై మీ విలువైన, రహస్య సమాచారం వారి చేతుల్లోకి వెళ్లిపోతుంది. క్షణాల్లో మీకు సంబంధించిన అన్ని ఖాతాల నుంచి నగదును మాయం చేసేస్తారు.ఏపీకే ఫైల్ పరిమాణం కొద్ది కేబీల్లోనే ఉంటుంది. కాబట్టి స్టోరేజీలో ఇది పెద్దగా స్పేస్‌ను తీసుకోదు. దీంతో ఇలాంటి ఒక ఫైల్ మన మొబైల్‌లోకి వచ్చినట్టే మనం గుర్తించలేకపోతాం. అంతేగాక ఇది పైకి కూడా కనిపించదు.మీ మొబైల్స్‌లో యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ అయ్యుంటే మాత్రం ఈ ఏపీకే ఫైల్స్ హానికరమైనవని వెంటనే మీరు తెలుసుకోగలరు. అప్పుడు తక్షణమే సదరు ఫైల్స్‌ను డిలేట్ చేయండి.గూగుల్ ప్లే స్టోర్ సూచనలను తప్పక పాటించాలి. డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు ఎలాంటి హెచ్చరికలు వచ్చినా ముందుకు వెళ్లకపోవడమే మంచిది. మొబైల్ ఫోన్‌ను ఎప్పటికప్పుడు రీబూట్ చేసుకోవాలి. బ్యాక్‌గ్రౌండ్ యాప్స్‌ను డిలేట్ చేయాలి. అప్పుడే హ్యాకర్స్‌కు మీ ఫోన్‌తో ఉన్న కనెక్షన్ తెగిపోతుంది.

# బిజినెస్

## గోల్డ్ లోన్ వ్యాపారంలోకి మరో ఎన్‌బీఎఫ్‌సీ..


## గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార విస్తరణే ముఖ్యం



భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ఒకటైన ఎల్అండ్‌టీ ఫైనాన్స్ గోల్డ్ లోన్ వ్యాపారంలోకి అడుగుపెట్టబోతుంది. పాల్ మర్చంట్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పీఎంఎఫ్ఎల్) గోల్డ్ లోన్ విభాగాన్ని కొనుగోలు చేయడం ద్వారా గోల్డ్ లోన్ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ కంపెనీ గోల్డ్ రంగంలో ఎలాంటి వృద్ధి ఆశిస్తుంది? అలాగే ఆ కంపెనీ లక్ష్యాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఎల్అండ్‌టీ ఫైనాన్స్ కంపెనీ పాల్ మర్చంట్స్ ఫైనాన్స్ జతకట్టడం వల్ల ఈ ఫ్రాంచైజ్ కంపెనీ సెక్యూర్డ్ లోన్ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోకు అదనంగా ఉంటుంది.ఇది మొత్తం క్యాష్ డీల్ అని స్లంప్ సేల్ ప్రాతిపదికన ముగింపు వరకు కొన్ని సర్దుబాట్లతో పాటు రూ. 537 కోట్ల మొత్తాన్ని చెల్లిస్తామని ఎల్ అండ్ టి ఫైనాన్స్ తెలిపింది. అయితే ఈ వ్యాపార బదిలీ 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం నాటికి ముగిసే అవకాశం ఉంది. చండీగఢ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లోని మార్కెట్‌లే టార్గెట్‌గా ఎల్ అండ్ టీ గోల్డ్ లోన్ వ్యాపారం చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎల్ అండ్ టీ ఫైనాన్స్ వద్ద తన శాఖల 24/7 రిమోట్ పర్యవేక్షణ కోసం పూర్తిగా పనిచేసే నెట్‌వర్క్, భద్రతా కేంద్రం ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే దాదాపు 700 మంది ఉద్యోగులతో ఎల్అండ్ టీ ఫైనాన్స్ 130 శాఖలను లాంచ్ చేస్తున్నట్లు కంపెనీ ఫిబ్రవరి 7న రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సందర్భంగా ఎల్‌టీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ %ు% సీఈఓ సుదీప్త రాయ్ మాట్లాడుతూ స్థిరమైన వృద్ధిని, ఆకర్షణీయమైన రాబడిని అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బంగారు రుణాలను ప్రజలకు విరివిగా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఎల్ అండ్ టీ ఫైనాన్స్ హోల్డింగ్స్ 2025 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికర లాభం రూ.626.4 కోట్లుగా నమోదైంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే రూ.640 కోట్ల నుంచి 2.1 శాతం తగ్గింది. అలాగే ఈ కంపెనీల లాభం వరుసగా 10 శాతం తగ్గింది. ఎన్‌బీఎఫ్‌సీ మేజర్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 11.4 శాతం పెరిగి రూ.1,833 కోట్ల నుంచి రూ.2,041 కోట్లకు చేరుకుంది. ఎల్ అండ్ టీ స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) గత త్రైమాసికంలో 3.19 శాతం నుంచి 3.23 శాతానికి పెరిగాయి. అయితే నికర ఎన్‌పీఏ 0.97 శాతంగా ఉంది. అలాగే ఈ కంపెనీ వడ్డీ ఆదాయం సంవత్సరానికి 15.1 శాతం పెరిగి రూ.3,306.30 కోట్ల నుంచి రూ.3,806.38 కోట్లకు చేరుకుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి విధులా? జాగ్రత్త మరి..




మనలో కొందరు తప్పని పరిస్థితుల్లో రాత్రి విధులకు వెళ్లాల్సివస్తుంది. అలాంటప్పుడు చుట్టూ ఉన్న పరిసరాలు, మనుషుల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.అవేంటంటే...చెక్ చేయండి.. ఆఫీసులో వాచ్‌మెన్‌లు, సెక్యూరిటీ గార్డులు ఉన్నారా లేదా అనేది పరిశీలించాలి. సీసీటీవీల నిర్వహణ విషయంపైనా దృష్టి పెట్టాలి. అవి ఉన్నా పని చేయనివైతే లాభం లేదు కదా. ఆఫీసులో అత్యవసర అలారం తప్పకుండా ఉండాలి. ఈ అంశాలపై అధికారులతో చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకునే వరకూ పోరాడుతూనే ఉండాలి. బయటకి వెళ్లేందుకు ముందే ఫోన్లో భద్రతా యాప్‌లను ఆన్‌లో పెట్టుకొని వెళితే సరి. సమయానికి ఒక బటన్ నొక్కగానే దగ్గర్లోని పోలీసులకు సమాచారం అందిస్తుంది.రవాణా.. సంస్థ నుంచే వాహనం వస్తే పేచీ లేదు. వాళ్లు వెరిఫికేషన్ చేసి ఉంటారు కనుక భద్రత ఉంటుంది. ప్రైవేట్ వాహనం అయితే మనమే అప్రమత్తంగా ఉండాలి. బండి నెంబరు, డ్రైవర్ ఐడీ వంటివి తప్పని సరిగా తెలుసుకోవాలి. పెప్పర్ స్ప్రే, చిన్న క్లోజ్ నైఫ్ వంటి వస్తువులను మీ బ్యాగులో తప్పకుండా పెట్టుకోవాలి. ప్రయాణంలో ఆపద ముంచుకొస్తే ఏం చేయాలన్నది ముందే ఆలోచించి జాగ్రత్తగా ఉండండి. అత్యవసర పరిస్థితుల్లో ఆ ప్రణాళికను అమలు చేయొచ్చు.చెప్పేయండి.. రాత్రివేళ విధులు సౌకర్యంగా అనిపించకపోయినా.. భద్రత లేదనిపించినా అధికారులతో పని వేళలు మార్చమని అడగండి. మీ భయాలను వారితో చర్చిస్తే మార్పే అవకాశం ఉంటుంది.

## ఇన్ఫెక్షన్లు తగ్గేలా..



సాధారణంగా మహిళలకు మూత్రాశయ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. మధుమేహం ఉన్నప్పుడు, తరచూ యాంటీబయోటిక్స్, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడటం వల్ల కూడా ఈ సమస్య రావొచ్చు.నిర్లక్ష్యం చేస్తే దాని తీవ్రత గర్భాశయం వరకూ చేరుతుంది. అందుకే మొదట్లోనే దీనిపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. నీళ్లను.. మూత్రం తక్కువగా వస్తున్నా, ఆ ప్రాంతంలో మంట అనిపిస్తున్నా శరీరంలో నీటి శాతం తగ్గిందని గ్రహించాలి. నీటిని ఎక్కువగా తీసుకోవాలి. వీలైతే కొబ్బరి నీళ్లు తాగితే మంచిది. యూరిన్ వచ్చినప్పుడల్లా వెళ్లండి. ఆపేందుకు ప్రయత్నించకండి. అప్పటికీ ఇన్ఫెక్షన్లొస్తే డాక్టర్లను సంప్రదించండి.ప్రోబయోటిక్స్.. ఇవి శరీరంలోని ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చెడు బ్యాక్టీరియాపై పోరాడేందుకు సాయపడతాయి. కాబట్టి పెరుగు, మజ్జిగ ఎక్కువ మోతాదులో తీసుకోవాలి. డాక్టర్ల సలహా మేరకు ప్రొబయోటిక్ పిల్స్ కూడా తీసుకోవచ్చు.విటమిన్ 'సి' తో.. తాజా పండ్లు తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్ సి అధికంగా ఉండేవైతే ఇంకా మేలు. ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువగా ఉడికించుకొని తినాలి. వేపుళ్లు, మసాలాలకి దూరంగా ఉండాలి. ఇన్ఫెక్షన్లు తగ్గేవరకు పచ్చళ్లు, ఉప్పు, కారం కూడా తక్కువగా తీసుకుంటే మంచిది.

## కాలేయం.. పదిలంగా ఉండాలంటే..!



కాలేయం.. మన శరీర భాగాల్లో అతిముఖ్యమైన అవయవాల్లో ఒకటి. రక్తం శుద్ధి చేయడం దగ్గర్నుంచి జీర్ణక్రియ సాఫీగా సాగడం వరకు..ఇలా వివిధ జీవ క్రియల్లో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే కొన్ని అలవాట్ల కారణంగా కాలేయం ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆ అలవాట్లు చిన్నవే అయినప్పటికీ దీర్ఘకాలంలో కాలేయం పనితీరుపై ప్రభావం చూపిస్తాయని, తద్వారా పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా కొన్ని సందర్భాల్లో మరణానికి సైతం దారి తీసే అవకాశం ఉందని వారు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలేయం ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆ అలవాట్లేంటో మనమూ తెలుసుకొని ఇకపైనా జాగ్రత్తపడదాం రండి..మనకి ఉండే ప్రతి అలవాటు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటుంది. ఈ క్రమంలోనే కొన్ని అలవాట్లు కాలేయం పనితీరుని ప్రభావితం చేయడమే కాకుండా, ఆరోగ్యాన్ని సైతం దెబ్బతీసే అవకాశాలున్నాయంటున్నారు నిపుణులు.నిద్రలేమి..ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రతిఒక్కరూ ఎనిమిది గంటల పాటు ప్రశాంతంగా నిద్రపోవాలి. ఈ మాట చాలాసార్లు వినే ఉంటాం. కానీ ప్రస్తుత లైఫ్‌స్టైల్ కారణంగా నిద్ర సమయం తగ్గడమే కాక గ్యాడ్జెట్స్ కారణంగా అంతరాయాలు ఏర్పడడమూ.. ఇలా వివిధ కారణాల వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. అయితే ఇలా సరిపడినంత నిద్ర లేకపోవడం వల్ల కాలేయంపై ఒత్తిడి పడుతుందని, ఫలితంగా దాని పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. కేవలం కాలేయం పైన మాత్రమే కాదు.. మన శరీరంలోని చాలా అవయవాల పనితీరుని నిద్రలేమి ప్రభావితం చేస్తుంది. అందుకే ప్రశాంతమైన నిద్ర ఆరోగ్యానికి చాలా అవసరం అని వైద్యులు సూచిస్తారు.

**బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా?**

మన శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపించడంలో కూడా కాలేయం ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాంటి లివర్ పనితీరు సక్రమంగా ఉండాలంటే అందుకు ఉదయాన్నే తప్పనిసరిగా అల్పాహారం తీసుకోవడం కూడా ఎంతో ముఖ్యం. కొంతమంది సమయం లేదనో.. లేక ఇతర కారణాల వల్లో ఉదయాన్నే అల్పాహారం తీసుకోవడం స్కిప్ చేస్తుంటారు. కానీ ఇది సరికాదు. పోషకాలతో నిండిన ఆహారపదార్థాలను బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవడం తప్పనిసరి. అలాగే అల్పాహార సమయంలో ప్రాసెస్డ్ ఫుడ్స్, టాక్సిన్లు అధికంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండాలి.

**ప్రతి చిన్నదానికీ మాత్రలా?**

తలనొప్పి వచ్చినా సరే.. దగ్గర్లోని ఫార్మసీకి పరుగులు తీయడం.. ట్యాబ్లెట్ వేసుకోవడం.. కొంతమందికి అలవాటు. కానీ ఇలా ప్రతి చిన్న సమస్యకీ వేసుకునే మందులు కూడా కాలేయం పనితీరుని ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వైద్యులు సూచించిన మందులు తగిన మోతాదులో వేసుకోవడమే ఉత్తమం.

**విటమిన్లు అందుతున్నాయా?**

బి- కాంప్లెక్స్ విటమిన్లు ఆరోగ్యానికి ఎంతో అవసరం అని అందరికీ తెలుసు. అయితే అవి తగినంత మోతాదులో శరీరానికి అందుతున్నాయా? లేదో? సరిచూసుకొని అవసరమైతే వాటికి ప్రత్యామ్నాయాలు తీసుకోవడం కూడా చాలా అవసరం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి బి విటమిన్స్ చాలా ఆవశ్యకమని వారు సూచిస్తున్నారు. అంతేకాదు.. వీగన్‌గా మారిన వారు బి12 విటమిన్ తగినంత అందుతుందో, లేదో సరిచూసుకోవడం కూడా చాలా ముఖ్యమట! ఇది ఎక్కువగా లభించే గుడ్లు, చేపలు, చీజ్, రొయ్యలు.. వంటి పదార్థాలను తప్పనిసరిగా డైట్‌లో చేర్చుకోవాలని సూచిస్తున్నారు.ప్రొటీన్లు ఎక్కువైతే..మనం తీసుకునే ఆహారపదార్థాల్లో ప్రొటీన్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు కూడా కాలేయ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలుంటాయని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది! అందుకే కేవలం ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలే కాకుండా కార్బోహైడ్రేట్లు కూడా మోతాదు మించకుండా తీసుకోవడం చాలా అవసరం.ఇవి గుర్తుంచుకోండి.. మూత్రం వచ్చినప్పుడు ఎక్కువ సమయం ఆపుకోకుండా వీలైనంత త్వరగా మూత్రవిసర్జన చేయాలి. ఫలితంగా శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోవడం ద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. అతిగా ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరగడం, ఊబకాయం.. వంటి ఆరోగ్య సమస్యలు బారిన పడడం సహజం. అయితే దీనివల్ల కూడా కాలేయం పనితీరు ప్రభావితం అవుతుంది. మనం తీసుకునే ఆహారపదార్థాల్లో చక్కెర అధిక మోతాదులో ఉంటే కాలేయం సరిగ్గా పని చేయదు. కాబట్టి వీలైనంత మితంగానే చక్కెరను డైట్‌లో భాగం చేసుకోవడం మంచిది. సరిపడినంత వ్యాయామం చేయకపోవడం, ఎక్కువగా ఒత్తిడికి గురవ్వడం.. వంటి కారణాలు కూడా కాలేయం ఆరోగ్యాన్ని ప్రభావితం చేసేవే!

# రైలు హైజాక్ ఉగ్రవాదులు వెనక భారత్ హస్తం

## పాక్ ఆరోపణలను తిప్పికొట్టిన భారత్

### ఉగ్రవాదమే పాక్ మూలమని ప్రపంచానికి తెలుసని వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి14( (అక్షరంన్యూస్)

బలోచిస్థాన్ రైలు హైజాకింగ్‌లో భారత్ పాత్ర ఉండొచ్చంటూ పాక్ విదేశాంగ శాఖ చేసిన ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది. తన సమస్యలకు పొరుగువారిని బాధ్యుల్ని చేసే ప్రయత్నం మానుకోవాలని మండిపడింది. 'పాక్ చేసిన నిరాధార ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపాలకు మూలం ఎక్కడుందో ప్రపంచానికి అంతటికీ తెలుసని హెచ్చరించింది. ఎదుటి వారిపై నెపం నెట్టి బాధ్యుల్ని చేసే బదులు పాక్ ఆత్మపరిశీలన చేసుకోవాలని భారత్ ఘాటుగానే స్పందించింది. తన అంతర్గత సమస్యలకు, వైఫల్యాలకు ఇతరులు కారణమని అనడం మానుకోవాలని విదేశాంగ శాఖ రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. హైజాకింగ్ ఘటనపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు ఆఫ్ఘనిస్థాన్‌లోని తమ లీడర్లతో టచ్‌లో ఉన్నారని అన్నారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలను ఆఫ్ఘాన్ భూభాగంలో అనుమతించరాదని అక్కడి వారికి తాము గతంలో అనేకసార్లు స్పష్టం చేసినట్టు కూడా పేర్కొన్నారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న పాత్రధారులు సూత్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా తమకు సహకరించాలని ఆఫ్ఘాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విలేకరులు భారత్ ప్రస్తావన తెచ్చారు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలకు గతంలో భారత్‌ను నిందించే పాక్ విధానంలో ఏమైనా మార్పు వచ్చిందా అని అన్నారు. దీనిపై పాక్ ప్రతినిధి స్పందిస్తూ తమ విధానంలో మార్పు ఏమీ లేదని అన్నారు. 'వాస్తవాల్లో మార్పు ఏమీ లేదు. పాక్‌పై ఉగ్రవాదం ఎగదోయడం వెనక భారత్ ఉంది. ఈ ఘటనలో మాత్రం కాల్ డాటా ఆఫ్ఘనిస్థాన్ పాత్ర సూచిస్తోంది. మేము అది మాత్రమే అన్నాము' అని అన్నారు. పొరుగు దేశాలను అస్థిరపరిచి ప్రపంచవ్యాప్తంగా హత్యలను భారత్ ప్రేరేపించే ప్రయత్నం చేస్తోందని కూడా అన్నారు. భారత మీడియా కూడా బలోచ్ చర్యలను పొగుడుతూ కథనాలు ప్రచురిస్తోందని, ఇది భారత విధానాలకు అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. దీంతో, భారత్ పాక్ తీరును ఎండగడుతూ గట్టి రిప్లై ఇచ్చింది. అయితే, రైలును తమ ఆధీనంలోకి తీసుకున్నామని ఇటీవల పాక్ ఆర్మీ పేర్కొంది. ఆపరేషన్ ముగిసినట్టు వెల్లడించింది. అయితే, బలోచ్ ఆర్మీ మాత్రం ఈ ప్రకటనను తోసి పుచ్చింది. బలోచిస్థాన్‌లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్ఖత్ అలీఖాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. పొరుగుదేశాల్లో అస్థిరత నెలకొల్పేందుకు ప్రయత్నిస్తూ, ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందని అన్నారు. సుమారు 425 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వేర్పాటువాదులు బోలన్ ప్రాంతంలో మంగళవారం హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు 33 మందినీ హతమార్చినట్లు పాకిస్థాన్ సైన్యం పేర్కొంది. రైలు హైజాక్ వెనక అఫ్గానిస్థాన్ హస్తం ఉందనేందుకు తమవద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ స్పందించింది. పాక్ చేస్తున్న నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. పాక్ బాధ్యతారహిత వ్యాఖ్యలు వారి దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. తమ సమస్యలను పరిష్కరించుకోలేని పాక్ ఇతర దేశాలపై నిందలు వేయడం మానుకోవాలని హితవు పలికింది.

## సింహాచలంలో వైభవంగా డోలోత్సవం

సింహాచలం,మార్చి14 (అక్షరంన్యూస్)

విశాఖపట్నం జిల్లా సింహాచలం పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పన్న స్వామి పెళ్లి చూపులు ఉత్సవం, డోలోత్సవం సంప్రదాయ బద్ధంగా జరిగాయి. అర్చకులు స్వామి, అమ్మవార్లను సింహగిరి పైనుంచి మెట్ల మార్గంలో కొండ దిగువకు తీసుకొచ్చారు. పుష్కరిణి ఉద్యాన మండపంలో దేవతామూర్తులను ఉయ్యాలలో అధిష్ఠించి చూర్ణోత్సవం, వసంతోత్సవం, ఉయ్యాల సేవలు నిర్వహించారు. అప్పన్న స్వామి సోదరి, పైడితల్లి అమ్మవారి కుమార్తెతో స్వామికి పెళ్లి కుదిరిన సందర్భంగా అర్చకులు, గ్రామస్థులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. డోలోత్సవం అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామ తిరువీధి మహోత్సవం కనుల పండువగా సాగింది. ఏప్రిల్ 8న సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవం, రథోత్సవం వైభవంగా జరగనున్నాయి.


## జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు

### ఫుట్‌పాత్‌పైకి ఎక్కిన కారు.. డ్రైవర్‌కు గాయాలు

హైదరాబాద్,మార్చి14అక్షరంన్యూస్)

మద్యంమత్తులో ఇటీవల జూబ్లీహిల్స్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గడిచిన నెలరోజుల వ్యవధిలో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. బడాబాబులు, వాళ్ల పిల్లలే అధికంగా రోడ్డు ప్రమాదాల బారీన పడుతున్నారు. అతిగా మద్యం తాగి కారు డ్రైవింగ్ చేయడం.. ఆ తర్వాత ప్రమాదాలు చేయడం ఇటీవల బాగా కామన్ అయిపోయింది. తాజాగా శుక్రవారం మరో కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ వన్‌లో ఉన్న సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న ఫుట్ పాత్ పైకి కారు దూసుకెళ్లింది. అతివేగంతో, అజాగ్రత్తతో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను కారు ఢీకొట్టింది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. మాదాపూర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపునకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగంతో దూసుకొచ్చిన కారును చూసి స్థానికులు పరుగులు తీశారు. ప్రమాదంలో ఫెన్సింగ్‌తో పాటు..కారు ముందు భాగం బాగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు !




హైదరాబాద్,మార్చి14 (అక్షరంన్యూస్)

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకానానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటు న్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు

తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు. డబ్బులకు ఇబ్బంది పడుతుంటే పథకాలతో బురిడీ కొట్టించడం సరికాదు. ఇవన్నీ ఎందుకంటే పాలకులకు ముందు చూపు ఉండాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చూడాలి. అలాగని ఉచిత పథకాలతో మభ్య పెట్టడం కాదు. కనీస వసతులు కల్పించి, ప్రజలు వారి కాళ్లమీద వారు నిలబడేలా చేయగలగాలి.

# జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

### ఫెడరల్ కోర్టు తీర్పుపై సుప్రీంకు ట్రంప్

వాషింగ్టన్,మార్చి14 (అక్షరంన్యూస్)

జన్మతః పౌరసత్వం రద్దుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్టుదలగా ఉన్నారు. తాజాగా తన ఆదేశాలను ఫెడరల్ కోర్టులు నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యాక్టింగ్ సొలిసిటర్ జనరల్ సారా హారిస్ ఈ పిటిషన్ సాధారణమైనదని అభివర్ణించారు. మూడు దిగువ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లను వ్యక్తిగత స్థాయికే పరిమితం చేయాలని ఆమె న్యాయస్థానాన్ని కోరారు. అంతేగాక, ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగబద్ధమా..?కాదా..?అన్న విషయంపై అభిప్రాయాన్ని మాత్రం కోరలేదు. ట్రంప్ జారీ చేసిన ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు తీవ్రమైన న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నాయి. మేరీల్యాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్ రాష్ట్రాల్లో పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టులు ఇంజెక్షన్ ఆర్డర్లు జారీ చేశాయి. ఈ ఆదేశాలు దేశ ఎగ్జిక్యూటివ్ విభాగాన్ని రాజ్యాంగపరమైన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నాయన్నారు. ఇటీవల ట్రంప్ సర్కారు తొలగించిన పలువురు ప్రొబేషనరీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ఆరు ఏజెన్సీలకు కాలిఫోర్నియాలో న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టినవారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతిఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ప్రవాస భారతీయులు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. అయితే ట్రంప్ ఆర్డర్ రాజ్యాంగ పరిధిలోకి వస్తుందా రాదా అన్నది చర్చ చేస్తున్నారు.



# పాఠశాలల పిల్లల టార్గెట్..

- మత్తు మందు ఇచ్చి మృగాళ్లకు అప్పజెప్పుతున్న వైనం
- పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి...

వరంగల్,మార్చి14( (అక్షరంన్యూస్)

వరంగల్‌లో ఓ కిలేడీ అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది.

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు కమలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 14/ అక్షరం న్యూస్ : సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని నార్సింగ్ మున్సిపల్ ప్రెసిడెంట్ కమలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీలోని నార్సింగి చౌరస్తా వద్ద కేటీఆర్ పిలుపు మేరకు దిష్టిబొమ్మ దగ్నం చేసే సమయంలో పోలీసులు వచ్చి డిష్టిబొమ్మను తీసుకొని వెళ్లారు. అక్కడే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలియజేశారు. రోడ్డుపైన కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ చేయడంతో రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి జై కేసీఆర్ జై తెలంగాణ నినాదాలు చేస్తూ అక్కడే ఉన్న పోలీసులు వారందరినీ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా కమలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి దారి తప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, గణేష్ రెడ్డి, నరసింహ, కార్తీక్, మల్లేష్, దర్శన్, ఉదయ్ కుమార్, అనిల్, లక్ష్మణ్, మాణిక్యం, శ్రీనివాస్, కుమార్, జైపాల్, రజినీకాంత్, అనిల్, రాజు, ఏసుదాస్, సంతోష్, వేణు, గంగుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సీతారామ ప్రాజెక్ట్ మిగిలిన పనులపై భేటీ...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (అక్షరంన్యూస్)

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో సీతారామ ప్రాజెక్ట్ మిగిలిన పనులపై భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ట్రంక్, సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, భూసేకరణ, ఖర్చు, నాణ్యత మరియు భవిష్యత్ ప్రణాళికలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం సత్తుపల్లి ట్రంక్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, మిగిలిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రాజెక్ట్ నాణ్యత, ఖర్చుల సమీక్ష, పని వేగం తదితర అంశాలను విశ్లేషించారు. మంత్రుల ఆదేశాలు: 1సత్తుపల్లి ట్రంక్ పనులను ఈ సంవత్సరంలోపు పూర్తి చేయాలి. 2, పంప్ హౌస్ – 4 నిర్మాణాన్ని కూడా ఈ ఏడాదిలో పూర్తి చేయాలి. 3. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం, కొత్తగూడెం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 4. పని నాణ్యత, ఖర్చు నియంత్రణ, పనుల సమయపాలనపై అధికారులు, కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. 5. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలి. 6, ప్రాజెక్ట్ పనుల్లో ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలి. సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణన్నరాబోయే మూడు సంవత్సరాలలో బ్యారేజీ నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యారేజీ ద్వారా 500 %వీఔ – 600 వీఔ% విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ రానున్న రోజుల్లో కీలకం కానుందనీ మంత్రి తుమ్మల స్పష్టం చేసారు. భవిష్యత్ లో కృష్ణా జలాలు ఇబ్బందిగా మారితే సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు స్థిరీకరణ కు సీతారామ ప్రాజెక్ట్ జీవధార గా నిలుస్తుందని , జూలూరు పాడు టన్నెల్ పూర్తయితే పాలేరు రిజర్వాయర్ కు గోదావరి నీళ్ళు చేరితే భవిష్యత్ లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సీతారామ వర ప్రదాయని గా మారుతుందని మంత్రి తుమ్మల ఉత్తమ్ కు వివరించారు. ఇరువురు మంత్రులు దీర్ఘ కాలిక ప్రయోజనాల కోసం రైతాంగం మేలు కోసం సాగు నీటికి బాటలు వేసే పనులు పై కీలక విషయాలు చర్చించినట్లు మంత్రులు తుమ్మల ఉత్తమ్ తెలిపారు..


# వైభవంగా తిరుకళ్యాణ మహోత్సవం




ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 14/అక్షరం న్యూస్.

:మడల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం క్రోధి నామ సంవత్సరం శుక్రవారం దేవాదాయ శాఖ. ఆధ్వర్యంలో అర్చకుల మంత్రోత్సవాలనడుమ మంగళ వాయిద్యాల జయజయ ధ్వానాల నడుమ తిరుకళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పక్క రాష్ట్రమైన చత్తీస్గడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తరలివచ్చారు. దీనితో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలుగ కుండా దేవా దాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో చలువ పందిల్లు, తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుతీపాలను ఏర్పాటు చేసారు. భక్తులు సరిహద్దు రాష్ట్రాల నుండి మరియు సరిహద్దు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మండల కేంద్రంలో సందడి నెలకొంది. జాతరకు వచ్చే భక్తులకు భగవాన్ సత్య సాయిభజన మండలి ఆధ్వర్యంలో త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనర మాజీ చీఫ్ విప్ రేగా కాంతారావు మంచి నీటి పంపిణితో పాటు మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 14 (అక్షరంన్యూస్)

ఎదులాపురం మున్సిపాలిటీ శ్రీసిటీ(బారుగూడెం) నందు కాకాని యశ్వంత్(బాబీ) అనన్య మినరల్ వాటర్ ప్లాంట్ ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట యువజన నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొన్న ముఖ్య నాయకులు ప్రారంభించారు. బండి జగదీష్ ,శ్రీ సిటీ చైర్మన్ శ్రీ గరికపాటి వెంకట్రావు , శ్రీ సిటీ సిఈఓ గరికపాటి విజయ్ నాళం సతీష్ , తమ్మేనేని నవీన్ , పొలూరి రమేష్,విజయ్ రెడ్డి,బండి రవి, రాధాకృష్ణ,దాసరి ఉపేందర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఖిలాషాపూర్ యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు బక్కరాజు యాదవ్



జనగామ జిల్లా/రఘు నాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 14 : మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రేస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా బక్క రాజు యాదవ్ నియామకం అయ్యారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున యూత్ నాయకులు పెద్దఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

## పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా కు అంతరాయం...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 14 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది విద్య శాఖ అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున అన్నారుగూడెం గోపాలపేట ,నరసింహారావుపేట, లక్ష్మీ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు రైతులు ప్రజలు సహకరించాలని. విద్యుత్ శాఖ ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## తల్లాడ థియేటర్లో చావా చిత్రాన్ని తిలకించిన.. తల్లాడ గౌడ బజార్ వాసులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 14 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల నాయకులు ఆధ్వర్యంలో గౌడ బజార్ వాసులను రాత్రి సోదరీ సోదరీమణులతో కలసి చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా చిత్రాన్ని తిలకించిన అనంతరం ఈ సినిమా చానా దేశభక్తి గల సినిమా అని శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ చరిత్ర కనులకు కట్టినట్టుగా ఆ కథ ఉందని అంతటి దీరోత్తమని చరిత్ర గల సినిమా చూడడం మాకు చాలా ఆనందంగానూ చరిత్ర పురుషుల గురించి తెలిసిందని ప్రతి ఒక్కరూ ఈ దేశభక్తి గల చావా సినిమాని చూడాలని వారు తెలిపారు. ఈ చిత్రానికి మమ్మల్ని ప్రేరేపించి చూపించిన భాజపా నాయకులు పెరిక కిరణ్, గాధె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, వాడవల్లి నాగేశ్వరరావు, సమ్మెట రాంబాబు లకు ధన్యవాదాలు తెలిపారు.

## 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్,మార్చి14((అక్షరంన్యూస్)

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హొటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్దన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## షూటింగ్‌లో గాయపడ్డ హీరోయిన్.. నుదుటిపై 13 కుట్లు



ఈ మధ్య సినీ ప్రముఖులు షూటింగ్స్‌లో ఎక్కువగా గాయపడటం సంబంధించిన వార్తలు వింటూ వస్తున్నాం. రిస్కీ స్టంట్స్ చేస్తూ లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నారు. అయితే రీసెంట్‌గా ఓ హీరోయిన్‌కి యాక్సిడెంట్ జరగగా, ఆమెని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమె నుదుటిన 13 కుట్లు వేసి చికిత్స చేశారు. ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు భాగ్య శ్రీ. సల్మాన్ ఖాన్‌తో కలిసి మైనే ప్యార్ కియా అంటూ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించన ఈ అందాల చిన్నది మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. వ్యాపారవేత్త వ్యాపారవేత్త హిమాలయ్ దస్సానిని పెళ్లి చేసుకుని సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. ఈ మధ్య పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాధే శ్యామ్ చిత్రంలో కీలక పాత్ర పోషించింది. రీఎంట్రీ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడడంతో భాగ్య శ్రీ అభిమానులు అప్సెట్ అయ్యారు. అయితే భాగ్ర శ్రీ సినిమా షూటింగ్‌లో కాకుండా గేమ్ ఆడుతూ గాయపడడం చర్చనీయాంశం అయింది. దాదాపు సినిమా స్టార్స్ అందరు సెట్స్‌లోనే ఎక్కువ గాయపడుతుంటారు. కాని భాగ్య శ్రీ పికిల్ బాల్ ఆడుతుండగా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ఫోటోలు, తలకి బ్యాండేజ్‌తో ఉన్న ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 13 కుట్లు ఆమెకి పడగా, ఫోటోలలో చాలా ప్రశాంతంగా కనిపిస్తుంది. ఆమె త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. భాగ్యశ్రీ 1989 లో చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించింది. ఆమె నటించిన మొదటి సినిమా 'మైనే ప్యార్ కియా' కాగా, ఇందులో సల్మాన్ ఖాన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. మొదటి సినిమానే సూపర్ హిట్ కావడంతో భాగ్యశ్రీకి ఫిల్మ్‌ఫేర్ అవార్డు కూడా వచ్చింది. ఆ తర్వాత తెలుగుతో పాటు బెంగాలీ, కన్నడ, భోజ్‌పురి, మరాఠీ వంటి భాషల్లోనూ మెరిసిందీ. చివరిగా లైఫ్ హిల్ గయూ అనే వెబ్ సిరీస్‌లో కనిపించింది. 2023లో నాలుగు సినిమాల్లో నటించిన భాగ్యశ్రీ ఆ తర్వాత కొత్తగా సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. 60కి చేరువ అవుతున్నా ఆమె గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. భాగ్య శ్రీ ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం ఏమి లేదని ఈ రోజు లేదా రేపు ఆమెని డిశ్చార్జ్ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.

## చిరంజీవికి మరో అరుదైన గౌరవం



మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం దక్కింది. యూకే ప్రభుత్వం ఆయనకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకుపైగా సినీ రంగానికి ఆయన చేస్తున్న విశేష సేవలకుగాను జీవిత సాఫల్య పురస్కారం అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న ఈ అరుదైన గౌరవాన్ని యూకే పార్లమెంటులో చిరంజీవి అందుకోనున్నారు.

## రాయలసీమ నేపథ్య కథలో అక్కినేని అఖిల్



కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు యువ హీరో అక్కినేని అఖిల్. గత చిత్రం 'ఏజెంట్' ఆశించిన స్థాయిలో సక్సెస్‌కాక పోవడంతో తదుపరి సినిమాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ప్రస్తుతం అఖిల్ స్వీయ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఓ చిత్రాన్ని చేస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకుడు. ఇటీవలే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. నేటి నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు తెలిసింది. రాయలసీమ నేపథ్యంలో పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అధికభాగం చిత్తూరు జిల్లాలో షూటింగ్ చేస్తారట. శ్రీలీలను కథానాయికగా తీసుకునే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్‌ను పెట్టబోతున్నారని వార్తలొస్తున్నాయి. దసరా బరిలో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## 100 పర్సంట్ స్ట్రైక్‌రేట్ సాధించిన హీరోనాని

నాని ఏపీ 2024 ఎలక్షన్స్ తర్వాత హండ్రెడ్ పర్సంట్ స్ట్రైక్ రేట్ అనే పదం బాగా వినిపించింది. పవన్ కళ్యాణ్ పార్టీ పోటీ చేసిన 21 స్థానాలలో గెలుపొందడంతో ఈ పదం ఎక్కువగా వినిపించింది. నిజంగా ఇది ఒక అద్భుతం. అయితే ఇలాంటి స్ట్రైక్ రేట్ దర్శకుల విషయానికి వస్తే రాజమౌళి, అనీల్ రావిపూడి సాధించారు. ఇక నిర్మాతగా హీరో నాని ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. హీరోగా మంచి ఇమేజ్ ఉన్న నాని వాల్ పోస్టర్ బ్యానర్ స్థాపించి నాని నిర్మాతగా మారాడు. తన అభిరుచికి తగిన కథల్ని ఎంచుకొని కొత్త టాలెంట్‌ని ప్రోత్సహిస్తున్నారు. 'అ' లాంటి కథని తెరపైకి తీసుకొచ్చి తనలో ఎంత దమ్ముందో నిరూపించాడు. ప్రశాంత్ వర్మ అనే దర్శకుడిని అ సినిమాతో పరిచయం చేసి ఇండస్ట్రీకి ఓ మంచి దర్శకుడిని కూడా అందించాడు. ఇక నాని నిర్మాణంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు కమర్షియల్ గా మంచి విజయాల్ని అందించాయి. శైలేష్ కొలను అనే దర్శకుడు ఈ సినిమాలతో తనలోని సత్తా చూపించాడు. ఇక త్వరలో హిట్



3 చేయబోతున్నాడు. దానికి ముందు కోర్ట్ అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు నాని .పరిమిత వనరులతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తుంది. సినిమాపై ఎంత నమ్మకం ఉంటే రెండు రోజుల ముందే నాని ప్రీమియర్స్ వేస్తాడు. కోర్ట్ నచ్చకపోతే హిట్ 3 కూడా చూడకండి అని ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు నాని. ఎంత ధైర్యం ఉంటే ఇలాంటి స్టేట్‌మెంట్ ఇస్తారు. అయితే కోర్టు హిట్ అయింది కాబట్టి సరిపోయింది కాని లేదంటే నానిని సోషల్ మీడియాలో గట్టిగా ట్రోల్ చేసేవారు. ఆ ప్రభావం 'హిట్ 3' పై కూడా ఉండేది. ఏది ఏమైన వరుసగా నాలుగు విజయాలతో నిర్మాతగా 100 స్ట్రయిక్ రేట్ సాధించాడు నాని. ఈ సినిమాలన్నీ ఒక ఎత్తు. రాబోతున్న హిట్ 3 మరో ఎత్తు అని చెప్పాలి. ఇక చిరంజీవి శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న సినిమాకు కూడా నాని సమర్పకుడు కాగా,ఈ సినిమాతో మరో హిట్ నాని తన ఖాతాలో వేసుకుంటాడని అంటున్నారు

## వింతవ్యాధితో బాధపడుతున్న స్నేహ

ఒకప్పుడు టాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ స్నేహ. 2000 నుంచి 2020 వరకు హీరోయన్ గా చాలా సినిమాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో ఆకట్టుకునేది. ఎక్కడ కూడా అశ్లీలతకి చోటు లేకుండా సినిమాలలో తన పాత్రలు ఎంచుకునేది. అయితే సినిమాలలో కొనసాగుతున్న సమయంలోనే స్నేహ 2012 మే 11న ప్రసన్న అనే నటుడిని వివాహం చేసుకుంది. తమిళ సినిమా షూటింగ్‌లో కలుసుకున్న వీరు, ఆ సినిమా షూటింగ్ అయిపోయే వరకు ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నారు. ఇక ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం స్నేహ వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంది. ఇక పెళ్లి తర్వాత సినిమాలు కాస్త తగ్గించిన స్నేహ సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తుంది. రామ్ చరణ్ వినయవిధేయ రామ సినినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీ ఎంట్రీ ఇచ్చిన ఈ భామ అనంతరం పలు హిట్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ పోషించింది. గత ఏడాది వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో 'గోట్' సినిమాలో విజయ్



దళపతి భార్యగా నటించి మెప్పించింది. టాలీవుడ్ లో సావిత్రి, సౌందర్య తరువాత అంత పద్దతిగల హీరోయిన్ గా స్నేహాకు మంచి పేరు ఉంది. కమర్షియల్ సినిమాలు ఇండస్ట్రీని ఏలుతున్న సమయంలో స్నేహ చీర కట్టుతోనే ఎక్కువగా కనిపించింది. తాజాగా స్నేహకి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో స్నేహ తన భర్తతో కలిసి ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో తనకి ఓసీడీ ఉందని తెలిపింది. దానికి వెంటనే రియాక్ట్ అయిన స్నేహ భర్త ప్రసన్న.. అవును ఇల్లు అది బాలేదు ఇది బాలేదు అంటూ 3 సార్లు మార్చింది. ఇక ఆమె మార్చకుండా ఉన్నది నన్ను ఒక్కడినే అంటూ సెటైర్ వేశాడు. అప్పుడు స్నేహ స్పం దిస్తూ.. అవును నాకు ఇల్లు ఎప్పుడు శుభ్రంగా ఉండాలి. కిచెన్ క్లీన్ లేకపోతే అస్సలు ఊరుకోను. ఈ ఓసీడీ సమస్య అరుదైనదే అయిన అంతగా భయపడాల్సిన పని లేదు అంటూ స్నేహ అప్పట్లో చెప్పుకు రాగా, ఇప్పుడు ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.

## మలయాళ ముద్దుగుమ్మకు ఓ వింత ప్రశ్న





చెత్త ప్రశ్నలు ఎందుకని సమాధానమిచ్చిన మాళవిక

ప్రస్తుతం తెలుగు, తమిళ్ భాషల్లో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందు తోంది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్. తంగలాన్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆ మధ్యన ఓ హిందీ సినిమాలోనూ తళుక్కుమందీ అందాల తార. ఇక ప్రస్తుతం ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోందీ మల యాళ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది మాళవిక. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే ఎప్పటి కప్పుడు తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫోటోలు, వీడియోలను తన ఫాలోవర్లతో పంచుకుంటుంది. ఇక తీరిక దొరికినప్పుడల్లా నెటిజన్లతో ముచ్చటిస్తుంటుందీ అందాల తార. వారు అడిగే ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిస్తుంటుంది. అలా తాజాగా కూడా తన ఫాలోవర్లతో ముచ్చటించింది మాళవిక. ట్విట్టర్ వేదికగా అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు ఇచ్చింది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి ఎవరికీ తెలియని విషయాలను పంచుకుంది. అయితే ఇదే సమయంలో ఒక నెటిజన్ దీనిని అడ్వాంటేజ్ గా తీసుకున్నాడు. ఓ నెటిజన్ మాళవికాను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన మాళవిక.. 'ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండి' అని గట్టిగా ఇచ్చిపడేసి ంది. దీంతో సదరు నెటిజన్ తన ప్రశ్నను డిలీట్ చేశాడు.

ఇక మాళవిక ట్వీట్ మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ప్రస్తుతం మాళవిక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ తో కలిసి 'ది రాజా సాబ్'సినిమాలో నటిస్తోంది. మారుతి తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో నిధి అగర్వాల మరో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే వరలక్ష్మి శరత్ కుమార్, సంజయ్ దత్, అనుపమ్ ఖేర్, రిద్ది కుమార్, మురలీ శర్మ, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మనందం, యోగిబాబు, వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం ది రాజా సాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కేబీసీ హెూస్ట్‌కు అమితాబ్ గుడ్‌బై

**ఐస్ లేదా షారూఖ్‌లో ఒకరు..?**



కౌన్ బనేగా కరోడ్ పతి ఈ షో ఆధారంగానే పలు భాషలలో ఇలాంటి షోలు రూపొంది మంచి సక్సెస్ అయ్యాయి. అయితే హిందీలో బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హెూస్ట్‌గా వస్తోన్న ప్రముఖ క్విజ్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి ఎంతో మందికి మంచి వినోదం పాటు విజ్ఞానం కూడా అందించింది. హెూస్ట్ సీట్‌లో అమితాబ్ బచ్చన్ తప్ప మరో సెలబ్రిటీని ఎవరు కూడా పెద్దగా ఊహించుకోలేకపోయారు. ఇటీవలే 16వ సీజన్ పూర్తి కాగా.. ఈ షో హెూస్ట్ నుంచి అమితాబ్ తప్పుకుంటారనే వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేశాయి. బిగ్ బి ఈ షోను వీడుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానుల గుండె పగిలినం పని అయింది. అయితే ఒకవేళ అమితాబ్ బచ్చన్' నుంచి వెళ్ళిపోతే ఆయన స్థానంలో షారూఖ్ ఖాన్ లేదా ఐశ్వర్యరాయ్ హెూస్ట్‌గా వస్తారని కూడా ప్రచారం జరిగింది. గత కొద్ది రోజులుగా ఇలా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిగ్ బీ క్లారిటీ ఇచ్చేశారు. 16వ సీజన్ చివరి ఎపిసోడ్‌లో మాట్లాడిన ఆయన ఎమోషనల్ స్పీచ్ ఇస్తూ అన్ని రూమర్స్‌కి చెక్ పెట్టారు. గత 16 సీజన్లలో కౌన్ బనేగా కరోడ్‌పతి విశేష ఆదరణ పొందింది. నేను హెూస్ట్‌గా వ్యవహరించిన ప్రతిసారీ ఆడియన్స్ నుంచి నాకు ఎంతో ప్రేమ మద్దతు లభించింది. గత 25 ఏళ్లుగా మమ్మల్ని అదే ప్రేమ, మద్దతు నిలబెట్టింది. ఈ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం నిజంగా విజయవంతమైందని నేను నమ్ముతున్నాను. ఇక లేడిస్ అండ్ జెంటిల్మెన్ వచ్చే సీజన్‌లో మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. మీ కృషిని నమ్మండి, కలలని సజీవంగా ఉంచుకోండి. ఎక్కడ ఆగకండి, ఎవరికి తలవంచకండి. మీరు ఇప్పుడు ఎలా ఉన్నారో అలానే ఉంటే వారు విలువైన వారు. ఈ సీజన్ నుండి నిష్క్రమిస్తున్నాను. తిరిగి వచ్చే సీజన్‌లో కలుద్దాం అని అమితాబ్ బచ్చన్ అనడంతో వచ్చే సీజన్‌కి కూడా ఆయనే హెూస్ట్‌గా ఉంటారని అందరికి ఓ క్లారిటీ వచ్చేసింది. ఇక అమితాబ్ విషయానికి వస్తే 80 ఏళ్ల వయస్సులో కూడా చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నారు. షోలు, సినిమాలతో సందడి చేస్తున్నారు. గతేడాది ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో మెప్పించిన ఆయన రజినీ వేట్టయాన్ సినిమాలో జస్టిస్ సత్యదేవ్‌గా కనిపించి అలరించారు. ప్రస్తుతం అమితాబ్ 'రామాయణ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.

## సాక్షి పంత్ పెళ్లిలో నవ్వులే పువ్వులు



భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ సోదరి సాక్షి పంత్ పెళ్లి ఇటీవల ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకకు ప్రస్తుత, మాజీ క్రికెటర్లు హాజరయ్యారు. అందరిలోకెల్లా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన ఫ్యామిలీతో అటెండ్ అయ్యాడు. పెళ్లికి ముందు నిర్వహించిన సంగీత్ కార్యక్రమంలో కూడా ధోనీ సందడి చేశాడు. పెళ్లి సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో ధోనీ, సాక్షి, పంత్ మధ్య ఆకర్షణీయ సంభాషణ జరిగింది. అక్కడున్న వాళ్లు ఏదో ప్రశ్న అడుగా.. తమ రిలేషన్ షిప్ లో ధోనీనే లక్కీ అని సాక్షి మురిపెంగా చెప్పింది. దీంతో అక్కడున్న వారంతా హుషారయ్యారు. మధ్యలోకి ఎంటరైన పంత్.. ఆడవాళ్లందరూ ఇలాగే అనుకుంటారని కౌంటర్ వేయడంతో అక్కడంతా నవ్వులు పువ్వులు పూశాయి. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు ఈ వీడియోపై కామెంట్లు చేస్తూ, లేకులు, షేర్లతో హెూరెత్తిస్తున్నారు. ఈ పెళ్లికి భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా హాజరయ్యాడు. ధోనీతో కలిసి తను ఫొటోలు దిగాడు. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నిజానికి 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ భారత్ సాధించడంలో వీరిద్దరూ కీలకపాత్ర పోషించారు. టీమంతా కలిసి కప్పు సాధిస్తే, ధోనీనే మొత్తం క్రెడిట్ కొట్టేస్తున్నాడంటూ గతంలో పలు సందర్భాల్లో పరోక్షంగా ధోనీపై గంభీర్ విమర్శలు చేశాడు. ఆ తర్వాత వీరెప్పుడు వేదికను పంచుకోలేదు. వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు లేవని ప్రచారంలో ఉంది.

# క్రీడోదయం

# ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

**అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం**

ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ



జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపింది.

ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# సంపదలోనూ వరుణ్ 'చక్రవర్తి'నే!

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను



ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

# కేకేఆర్ ను నా స్టైల్లో నడిపిస్తా

**కోల్ కతా నైట్ రైడర్స్ హెడ్ కోచ్ బ్రావో**

ఐపీఎల్లో మూడో అత్యంత విజయవంతమైన జట్టు కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు హెడ్ కోచ్ గా వెస్టిండీస్ మాజీ కెప్టెన్ డ్వేన్ బ్రావో సెలెక్టయ్యాడు. తాజాగా కేకేఆర్ జరిపిన మీడియా సమావేశంలో తన మనసులోని మాటను పంచుకున్నాడు. ఐపీఎల్లోనే అత్యంత విజయవంతమైన జట్లలో కేకేఆర్ ఒకటని, ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తర్వాత మూడు టైటిల్స్ గెలిచిన టీమ్ కేకేఆరేనని గుర్తు చేశాడు. గత సీజన్ లో ప్రస్తుత భారత హెడ్ కోచ్ గౌతం గంబీర్ జట్టును విజయవంతంగా ముందుకు నడిపించాడు. అతని వారసుడిగా కోచింగ్ బాధ్యత స్వీకరించడం సవాలు లాంటిదేనని పేర్కొన్నాడు. గతేడాది విజయవంతమైన ఫార్ములాలు అమలు చేయడంతోపాటు సొంతంగా తన కొన్ని ప్రణాళికలు అమల్లో పెట్టి, నా స్టైల్లో నడిపించేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. అలా చేయకపోవడం సరికాదని చమత్కరించాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో టీమ్ మేనేజ్మెంట్.. గతేడాది కోర్ టీమ్ ను తిరిగి రూపొందించాలని భావించామని పేర్కొన్నాడు. ఈ క్రమంలో కొంతమంది ప్లేయర్లను తిరిగి తీసుకున్నామని వెల్లడించాడు. ఈక్రమంలోనే రూ.23.75 కోట్లకు ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ ను కొనుగోలు చేసింది.

# సోషల్ మీడియాలో ధనశ్రీ భావోద్వేగ రియాక్షన్

భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. 2020లో వివాహం చేసుకున్న ఈ జంట, గత 18 నెలలుగా విడివిడిగా జీవిస్తున్నట్లు తెలుస్తోంది. విడాకుల కేసు విచారణలో ఉండగానే, చాహల్ పేరు మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఆర్జే మహవాష్‌తో డేటింగ్ చేస్తున్నట్లు గాసిప్‌లు వస్తుండగా, ధనశ్రీ ఎమోషనల్ రియాక్షన్ ఇచ్చింది. బుధవారం ముంబైలో జరిగిన అభిషేక్ బచ్చన్ నటించిన బి హ్యాపీ సినిమా స్క్రీనింగ్‌కి ధనశ్రీ హాజరైంది. ఈ ఈవెంట్ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడింది. మెరూన్, తెలుపు రంగు కో-ఆర్డ్ సెట్లో స్టైలిష్‌గా మెరిసిన ఆమె, చాలా సంతోషంగా ఫోటోగ్రాఫర్లతో మాట్లాడింది. అయితే, ఆమె ముఖంలో కొంత ఆలోచనాత్మకమైన భావం కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ వీడియోలో ధనశ్రీ, "నేను చాలా భావోద్వేగానికి గురయ్యాను" అని వ్యాఖ్యానించింది. ఈ మాటలు వినగానే అభిమానులు ఆమె మనస్థితిని గమనించి, విడాకుల ప్రక్రియలో ఆమె ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి ఇది నిదర్శనమని భావించారు. ఈ ఘటనకు ముందు ధనశ్రీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో, "మహిళలను నిందించడం ఎల్లప్పుడూ ఫ్యాషన్‌లో ఉంటుంది" అని రాసిన మెసేజ్‌ను షేర్ చేసింది. ఈ పోస్ట్ ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత వచ్చింది. ఆ మ్యాచ్‌లో యుజ్వేంద్ర చాహల్, ప్రముఖ ఆర్జే మహవాష్‌తో కలిసి కనిపించాడు. ఇది అభిమానుల మధ్య కొత్త చర్చకు దారి తీసింది. చాహల్ కొత్తగా డేటింగ్ చేస్తున్నాడా? అన్న ప్రశ్నలు విస్తృతంగా వ్యాపించాయి. దీంతో, ధనశ్రీ పెట్టిన రహస్య పోస్ట్ చాహల్‌పై వ్యంగ్యంగా ఉందని అనేక మంది భావించారు. ధనశ్రీ ఈ పోస్ట్ ఎందుకు పెట్టిందనే దానిపై రెండు విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు ఇది చాహల్ కొత్త డేటింగ్ వార్తలపై ఆమె స్పందన అని అనుకుంటున్నారు. మరికొందరు, ఆమె తనపై జరుగుతున్న ట్రోలింగ్‌కు ఇదో సమాధానం అని చెబుతున్నారు. విడాకుల ప్రకటన చేసినప్పటి నుండి ధనశ్రీపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. చాలా మంది అభిమానులు ఆమెను నెగెటివ్‌గా చూస్తున్నారు, మరికొందరు ఆమెను సపోర్ట్ చేస్తున్నారు. ఇటీవల, ధనశ్రీ వర్మ తన మాజీ భర్త యుజ్వేంద్ర చాహల్ నుండి రూ. 60 కోట్లు జీవనభృతి (అలిమనీ)గా కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఇది పూర్తిగా పుకారు మాత్రమే అని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609